www.prajanaava.in

Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల రూ.5.00

Published from: Karimnagar, Hyderabad, Rangareddy Circulated to: Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

కరీంనగర్ | సంపుటి 03 | సంచిక: 291 | శుక్రవారం | 19 జూన్, 2026

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న
ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
: 99484 33277 / 9014966169





# ఉద్రిక్తతలకు తెర

## అమెరికా-ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం

- అధ్యక్షుల సంతకాలతో అమల్లోకి డీల్
- కీలక ఒప్పందంపై ట్రంప్, పెజెష్కియాన్ సంతకాలు
- 'ఇస్లామాబాద్ ఎంఓయూ'కు గ్రీన్‌సిగ్నల్
- తెరుచుకోనున్న హర్మూజ్.. ప్రపంచ మార్కెట్లకు ఊరట

**పారిస్:** అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ ఇరు దేశాలు కుదుర్చుకున్న శాంతి ఒప్పందం అమల్లోకి వచ్చే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. 14 అంశాలతో కూడిన 'ఇస్లామాబాద్ మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ బిట్వీన్ ద యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా అండ్ ద ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్'పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ అధికారికంగా సంతకాలు చేశారు. దీంతో ఈ ఒప్పందం తక్షణమే అమల్లోకి రానుంది. జీ7 శిఖరాగ్ర సమావేశం అనంతరం ఫ్రాన్స్‌లోని వెర్సైల్స్ ప్యాలెస్‌లో అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ఏర్పాటు చేసిన విందు సందర్భంగా ఈ సంతకాల కార్యక్రమం జరిగింది. దీనికి సంబంధించిన వీడియోను వైట్‌హౌస్ విడుదల చేసింది. ఇరాన్‌తో కుదిరిన ఒప్పందం శాశ్వత శాంతికి దోహదపడుతుందని, హర్మూజ్ జలసంధి తిరిగి తెరుచుకోవడంతో అంతర్జాతీయ మార్కెట్లో ఇంధన ధరలు తగ్గే అవకాశం ఉందని మెక్రాన్ పేర్కొన్నారు. వాస్తవానికి ఈ సంతకాల కార్యక్రమం స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో జరగాల్సి ఉన్నప్పటికీ, ముందుగానే ఫ్రాన్స్‌లోనే పూర్తి కావడం విశేషం. అయితే, జెనీవాలో ఇరు దేశాల ప్రతినిధుల సమావేశం మాత్రం యథావిధిగా జరుగుతుందని ఇరాన్ అధికారులు వెల్లడించారు.

### హర్మూజ్‌లో మళ్లీ సందడి

అమెరికా-ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధిలో మళ్లీ కదలిక ప్రారంభమైంది. ఉద్రిక్తతలు, ఆంక్షల కారణంగా కొంతకాలంగా అక్కడ నిలిచిపోయిన నౌకలు తిరిగి తమ గమ్యస్థానాల వైపు ప్రయాణం ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నట్లు తాజా నివేదికలు వెల్లడించాయి. నౌకల రాకపోకలను పర్యవేక్షించే 'విండ్‌వార్డ్' ట్రాకింగ్ వ్యవస్థ సమాచారం ప్రకారం, హర్మూజ్ సమీపంలో వంద రోజులకుపైగా నిలిచిపోయిన కొన్ని నౌకలు గురువారం ఉదయం నుంచి తిరిగి కదలడం ప్రారంభించాయి. తొలుత చైనాతో అనుబంధం ఉన్న ఐదు నౌకలు ప్రయాణం మొదలుపెట్టగా, అనంతరం యూరోపియన్ జెండాలతో ఉన్న మరో రెండు నౌకలు కూడా అదే మార్గంలో ప్రయాణించినట్లు వెల్లడైంది. ఇప్పటికే బయలుదేరిన ఈ ఏడు నౌకలు గత మూడు నెలలకుపైగా హర్మూజ్ పరిసర ప్రాంతాల్లో నిలిచిపోయినవేనని సమాచారం. వీటితో పాటు హాంకాంగ్, జపాన్‌కు చెందిన మరికొన్ని భారీ నౌకలు కూడా లంగరు ఎత్తి జలసంధి వైపు కదిలేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. కాల్పుల విరమణ ఒప్పందం అమలు, వ్యూహాత్మకమైన హర్మూజ్ జలమార్గం పునఃప్రారంభంపై అంతర్జాతీయ వాణిజ్య వర్గాల్లో విశ్వాసం పెరుగుతోందని నౌకల ట్రాకింగ్ సంస్థలు అంచనా వేస్తున్నాయి. అయితే, హర్మూజ్‌లో పూర్తిస్థాయిలో సాధారణ పరిస్థితులు నెలకొనడం అనేది అమెరికా, ఇరాన్ దేశాలు శాంతి ఒప్పందాన్ని ఎంత నిబద్ధతతో అమలు చేస్తాయన్న దానిపైనే ఆధారపడి ఉండనుంది.

### కొత్త ఆంక్షలు వద్దు..

ఈ అవగాహన ఒప్పందాన్ని బలహీనపరిచే చర్యలను అమెరికా చేపట్టకూడదని ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి స్పష్టం చేశారు. 60 రోజుల ఒప్పంద కాలంలో కొత్త ఆంక్షలు విధించడం, ప్రాంతంలో సైనిక మోహరింపులు పెంచడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని అమెరికాను కోరారు. అలాగే, తమ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియాన్ని విదేశాలకు తరలించే ఉద్దేశం లేదని తేల్చిచెప్పారు. అమెరికా-ఇరాన్ మధ్య ఒప్పందానికి మధ్యవర్తిత్వం వహించిన పాకిస్థాన్ కూడా ఈ పరిణామాన్ని ధ్రువీకరించింది. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఈ ఒప్పందాన్ని 'ఇస్లామాబాద్ అవగాహన ఒప్పందం'గా అభివర్ణించారు. తొలి దశలో భాగంగా ఇరాన్ హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరవనుండగా, అమెరికా నావికా దిగ్బంధాన్ని ఎత్తివేయనున్నట్లు వెల్లడించారు.

### ప్రపంచం మరింత సురక్షితం: ట్రంప్

అమెరికా-ఇరాన్ శాంతి ఒప్పందంపై సంతకాలు పూర్తైన నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాలను కలిగి ఉండదని మరోసారి స్పష్టం చేశారు. ప్రపంచం మరింత సురక్షితంగా మారుతోందని, అంతర్జాతీయ మార్కెట్లు సానుకూల సంకేతాలను ఇస్తున్నాయని పేర్కొన్నారు. తన సామాజిక మాధ్యమ వేదిక 'ట్రూత్ సోషల్'లో చేసిన పోస్టులో ట్రంప్ ఈ విషయాలను వెల్లడించారు. చమురు సరఫరా సాధారణ స్థితికి చేరుకుంటోంది. ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాలను కలిగి ఉండదు. ప్రపంచం మరింత సురక్షితంగా ఉంటుంది. స్టాక్ మార్కెట్లు రికార్డు స్థాయిలో దూసుకుపోతున్నాయి. ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. అమెరికా గతంలో కంటే మరింత బలంగా, సురక్షితంగా ఉంది అని ఆయన పేర్కొన్నారు. ఇదే అంశంపై కొన్ని గంటల ముందు కూడా ట్రంప్ స్పందించారు. ఇరాన్ విషయంలో తాను కఠినంగా వ్యవహరించలేదని భావిస్తున్నవారు, స్టాక్ మార్కెట్లు రికార్డు స్థాయిని తాకుతున్న విషయాన్ని గమనించాలని సూచించారు. తాజా పరిణామాలు తమ విదేశాంగ, ఆర్థిక విధానాల విజయానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

# కబ్జాదారుల భరతం పడతాం

- ప్రభుత్వ భూముల ఆక్రమణలను ఇక సహించం
- భూకబ్జాలతో ప్రజలు ఇబ్బందులు పడకూడదనే హైడ్రా వ్యవస్థను తీసుకొచ్చాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నాలపై ఆగ్రహం
- గుర్రంగూడ ఏకో పార్క్‌లో వన మహోత్సవ కార్యక్రమానికి శ్రీకారం



**ప్రజానావ, రంగారెడ్డి:**

ప్రభుత్వ భూములను ఆక్రమించేందుకు ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. భూకబ్జాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకే హైడ్రా వ్యవస్థను తరువాయి 2లో



# రష్యాపై డ్రోన్ దాడులు

02

- రాజధాని మాస్కో లక్ష్యంగా విరుచుకుపడ్డ ఉక్రెయిన్
- విమానాశ్రయాల మూసివేత
- 500కు పైగా డ్రోన్లను కూల్చివేసినట్లు ప్రకటించిన రష్యా రక్షణ శాఖ

# 30 నుంచి రైతు భరోసా

## తొమ్మిది రోజుల పాటు రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ

- మధిర సభలో విడుదల చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్
- ఏడు రకాల సన్నాలకు బోనస్
- యూరియా కోటా, ధాన్యం కొనుగోళ్లు, మెట్రో విస్తరణపై కేంద్రాన్ని కోరనున్న రాష్ట్ర ప్రభుత్వం
- కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు.. వివరాలు వెల్లడించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

02

### మూడ్రోజులు రిజిస్ట్రేషన్ సేవలు బంద్

- ఈ నెల 26 నుంచి 28 వరకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ ఆన్‌లైన్ సేవలకు తాత్కాలిక విరామం
- సర్వర్ నిర్వహణ, భద్రతా ప్రమాణాల మెరుగుదలకు చర్యలు
- 29 నుంచి యథావిధిగా అందుబాటులోకి..

02

### బంగారం దిగుమతులకు బ్రేక్

- కస్టమ్స్ డ్యూటీ పెంపుతో 70 శాతం తగ్గుముఖం
- నెల రోజుల్లో కేవలం 25-30 టన్నులే దిగుమతి

02

# ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

- జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- గుర్తింపు సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఆదేశాలు
- పెండింగ్ కారుణ్య నియామకాలు త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచన
- కొత్త బస్ స్టేషన్లు, ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణపై సమీక్ష



**ప్రజానావ, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) ఉద్యోగులకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త చెప్పారు. ఆర్టీసీ సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్ అమలు చేయనున్నట్లు ప్రకటించారు. అలాగే, ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం టీజీఎస్‌ఆర్టీసీ ఉన్నతాధికారులతో సమావేశమైన మంత్రి పొన్నం ప్రభాకర్ పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. నాగర్‌కర్నూల్, పెద్దపల్లి బస్ డిపోల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వేములవాడ, కథలాపూర్ బస్ స్టేషన్లకు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. హుజూర్‌నగర్, కోదాడ, నాగర్‌కర్నూల్ బస్ స్టేషన్ల నిర్మాణానికి ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. ములుగు బస్ స్టేషన్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని తరువాయి 2లో



# మైనార్టీల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం

- సంక్షేమం, విద్యాభివృద్ధికి భారీగా నిధుల కేటాయింపు
- ఉర్దూ అకాడమీ స్వర్ణోత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ముషాయిరాలు
- మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణాలను వేగవంతం చేయాలి: ఉప ముఖ్యమంత్రి భట్టి

02

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ

## జర్నలిస్టులకు అవగాహన

ప్రజానావ, హైదరాబాద్ : జర్నలిస్టుల కోసం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ అంశంపై తెలంగాణ మీడియా అకాడమీ, తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయ అధికారులతో ప్రత్యేక అవగాహన మరియు పరస్పర చర్చా కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం ఈ నెల 22వ తేదీ సోమవారం నాడు ఉదయం 11.00 గంటలకు మీడియా అకాడమీ ఆడిటోరియం, చాపెల్ రోడ్, నాంపల్లి, హైదరాబాద్‌లో నిర్వహించబడుతుంది. ఈ సమావేశంలో ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయ అధికారులు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, దాని లక్ష్యాలు, అమలు విధానం, ప్రజల భాగస్వామ్యం, ఓటరు నమోదు, సవరణలు తదితర అంశాలపై సమగ్రంగా వివరించనున్నారు. అలాగే జర్నలిస్టులు తమ సందేహాలను నేరుగా అధికారులను అడిగి నివృత్తి చేసుకునే అవకాశం కల్పించబడుతుంది. ఈ కార్యక్రమం మధ్యాహ్నం 1.00 గంటలకు ముగియనుంది. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన జర్నలిస్టులు తమ పేర్లను 20వ తేదీ మధ్యాహ్నం 1.00 గంటలలోపు వాట్సాప్ నంబర్ 7093600977 కు పంపి నమోదు చేసుకోవలసిందిగా కోరడ మైనది. కార్యక్రమ నిర్వహణ సౌలభ్యం దృష్ట్యా, నిర్దేశిత గడువులోపు తమ పేర్లను నమోదు చేసుకున్న జర్నలిస్టులకు మాత్రమే కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించబడుతుంది.

# ముగిసిన బ్రహ్మానాయుడు కస్టడీ

- కోర్టుకు తరలించిన పోలీసులు
- పోలీసులకు సహకరించని మాజీ ఎమ్మెల్యే

ప్రజానావ, హైదరాబాద్ : ఫేక్ జీవో సులో వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కస్టడీ పూర్తయ్యింది. మూడురోజుల కస్టడీ ముగియడంతో బొల్లా బ్రహ్మనాయుడిని రంగారెడ్డి జిల్లా కోర్టుకు పోలీసులు తరలించారు. బ్రహ్మనాయుడిని సైబరాబాద్ ఈవోడబ్ల్యూ అధికారులు మూడు రోజులపాటు కస్టడీకి తీసు కొని విచారించారు. అయితే కస్టడీలో పోలీసులకు మాజీ ఎమ్మెల్యే ఏమాత్రం సహకరించనట్లు తెలుస్తోంది. ఏ ప్రశ్న అడిగినా 'తెలియదు, గుర్తులేదు' అనే సమాధానాలు చెప్పినట్లు సమాచారం. రూ.1000 కోట్ల భూమిని అక్రమంగా కొట్టేయాలని బ్రహ్మనాయుడు ప్లాన్ చేసినట్లు ఈవోడబ్ల్యూ అధికారుల విచారణలో వెల్లడైంది. భూమిని కొట్టేసేందుకు బ్రహ్మనాయుడు రూ.8 కోట్లు సమర్పినట్లు అధికారులు గుర్తించారు. దీనిపైనే ప్రశ్నలు వేయగా.. మాజీ ఎమ్మెల్యే సమా ధానాలు దాటవేసినట్లు తెలుస్తోంది. మరికొన్ని ప్రశ్నలకు మౌనంగా ఉంటూ తకు ఏమీ తెలియదని బుకాయించే ప్రయత్నం చేసినట్లు సమాచారం. ఇప్పటి ఐదుగురు నిందితులు కస్టడీలో వెల్లడించిన వివరాలను ఆధారంగా చేసుకొని బ్రహ్మనాయుడిని అధికారులు ప్రశ్నించారు. 'వారు చెప్పిన సమాధానాలకు నాకు ఎలాంటి సంబంధం లేదు' అని పోలీసుల ముందు బ్రహ్మనాయుడు బుకాయించే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది.

# నెత్తురోడిన రాష్ట్ర రహదారులు

- వేర్వేరు ప్రమాదాల్లో 8మంది మృతి
- మేడ్చల్ వద్ద ప్రమాదంలో ముగ్గురు మృతి
- వరంగల్ రహదారి ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం




ప్రజానావ, హైదరాబాద్ : రాష్ట్రంలోని రహదారులు నెత్తురోడాయి. వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఎనిమిది మంది మృతి చెందారు. హైదరాబాద్ – వరంగల్ జాతీయ రహదారిపై మినీ ట్రక్కును లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందారు. ఎస్సై బండి శ్రవణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. దేవరుప్పుల మండలంలో కిరాణా దుకాణం నిర్వహించే జాట్ రోహిత్, యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండ కొత్తపల్లికి చెందిన మధు.. టాటా ఏస్ మినీ ట్రక్కులో హైదరాబాద్ నుంచి కిరాణా సామగ్రి తీసుకొస్తుండగా.. తెల్లవారుజామున జనగామ జిల్లా లింగాలఘనపూర్ మండలం నెల్లుట్ల సమీపంలోకి రాగానే ట్రక్కు టైరు పంక్చర్ అయింది. అదే దారిలో వెళ్తున్న లారీని ఆపి జాకీ తీసుకున్నారు. లారీ క్లీనర్ రాజేందర్, ట్రక్కు డ్రైవర్ మధు, కిరాణా దుకాణ యజమాని రోహిత్.. పంక్చర్ అయిన టైరును మారుస్తున్న క్రమంలో వెనుక నుంచి మరో లారీ వేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఇద్దరు జనగామ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ పరిధిలోని తుర్కపల్లి–మురహరిపల్లి మధ్య ఘర రోడ్డు ప్రమాదం జరిగింది. కరీంనగర్ నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న కారు అదుపుతప్పి డివైడర్‌పైకి దూసుకెళ్లింది. ఆ తర్వాత అతి వేగంతో ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఒ కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. ఘటనపై పోలీసులు సు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సమాచారం అందిన వెంటనే మేడ్చల్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు ముమ్మరం చేశారు. కారులో నుంచి మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. ఈ ప్రమాదంతో హైవేపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు యత్నించారు. వికారాబాద్‌జిల్లా పరిగి మండలం చిగురాల్‌పల్లి వద్ద బైక్‌ను టిప్పర్ లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో మోమిన్‌కలాన్‌కు చెందిన జావీద్ పాషా (30) అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. రాజన్న సిరిసిల్ల జిల్లా ఒద్రంలోని బైపాస్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. మరో ముగ్గురు గాయపడ్డారు. హైదరాబాద్ నుంచి జగిత్యాల వైపు వెళ్తున్న కారు, డీసీఎం వ్యాన్ సిరిసిల్ల బైపాస్‌పై ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న అభిషేక్ అక్కడికక్కడే మృతిచెందాడు. మరో ముగ్గురు గాయపడ్డారు. కారులో ప్రయాణిస్తున్న వారిది జగిత్యాలగా తెలుస్తోంది. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# మూడ్రోజులు రిజిస్ట్రేషన్ సేవలు బంద్

- ఈ నెల 26 నుంచి 28 వరకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ ఆన్‌లైన్ సేవలకు తాత్కాలిక విరామం
- 29 నుంచి యథావిధిగా అందుబాటులోకి

ప్రజానావ, హైదరాబాద్: స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ వెబ్‌సైట్‌తో పాటు అనుబంధ ఆన్‌లైన్ సేవలు జూన్ 26 నుంచి 28వ తేదీ వరకు తాత్కాలికంగా అందుబాటులో ఉండవని ఆ శాఖ ఇన్స్పెక్టర్ జనరల్ (ఐజీ) రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. దాదాపు ఐదేళ్ల తర్వాత చేపడుతున్న షెడ్యూల్డ్ సర్వర్ నిర్వహణ పనుల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. సర్వర్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా పని చేసేలా చేయడం, భద్రతా ప్రమాణాలను బలోపేతం చేయడం, సేవల నాణ్యతను మెరుగుపరచడం లక్ష్యంగా ఈ తాత్కాలిక విరామం అవసరమైందని పేర్కొన్నారు. జూన్ 26న మొహర్రం, జూన్ 28న ఆదివారం సెలవు దినాలు కావడంతో, మధ్యలో ఉన్న జూన్ 27న మాత్రమే ప్రభుత్వ పని దినంలో రిజిస్ట్రేషన్ సేవలకు అంతరాయం కలుగుతుందని స్పష్టం చేశారు. సాధారణ ప్రజలకు ఇబ్బందులు తక్కువగా ఉండేలా ఈ షెడ్యూల్‌ను రూపొందించినట్లు తెలిపారు. ప్రజలు తమ రిజిస్ట్రేషన్ సంబంధిత పనులను ముందుగానే ప్రణాళిక చేసుకోవాలని, జూన్ 29వ తేదీ నుంచి అన్ని సేవలు యథావిధిగా పునఃప్రారంభమవుతాయని ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. శాఖ నిర్వహణ పనులకు ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# బంగారం దిగుమతులకు బ్రేక్

- కస్టమ్స్ డ్యూటీ పెంపుతో 70 శాతం తగ్గుముఖం
- నెల రోజుల్లో కేవలం 25-30 టన్నులే దిగుమతి

న్యూఢిల్లీ: దేశంలో బంగారం దిగుమతులు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. పసిడిపై కేంద్ర ప్రభుత్వం కస్టమ్స్ సుంకాన్ని దాదాపు రెట్టింపు చేసిన నేపథ్యంలో దిగుమతులు సుమారు 70 శాతం మేర క్షీణించినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. గత నెల రోజుల వ్యవధిలో కేవలం 25 నుంచి 30 టన్నుల బంగారం మాత్రమే దిగుమతి అయినట్లు సమాచారం. మే 13న కేంద్ర ప్రభు త్వం బంగారం, వెండిపై అమలులో ఉన్న 6 శాతం దిగుమతి సుంకాన్ని 15 శాతానికి పెం చింది. ఈ నిర్ణయం అనంతరం బంగారం దిగు మతులు గణనీయంగా తగ్గడం గమనార్హం. సుంకాల పెంపునకు ముందు ప్రతి నెలా సగటున 75 నుంచి 100 టన్నుల వరకు బంగారం దిగుమతి అయ్యే దని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. మే నెలలో బంగారం దిగుమతుల విలువ 34 శాతం పెరిగి 3.41 బిలియన్ డాలర్లకు చేరుకుం ది.

### విదేశీ మారక నిల్వల పరిరక్షణే లక్ష్యం

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని ఏప్రిల్-మే నెలల మధ్యకాలంలో బంగారం దిగుమతుల విలువ ఏకంగా 60.14 శాతం పెరిగి 9.04 బిలియన్ డాలర్లకు చేరింది. ఈ నేపథ్యంలో దిగుమతుల వ్యయాన్ని తగ్గించడంతో పాటు విదేశీ మారక ద్రవ్య నిల్వలను పరిరక్షించేందుకు బంగారం కొనుగోళ్లను తగ్గించాలని ప్రధాని నరేంద్ర మోదీ పౌరులకు పిలుపునిచ్చారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత్ మొత్తం 721.03 టన్నుల బంగారాన్ని దిగుమతి చేసుకోగా, వాటి విలువ 71.98 బిలియన్ డాలర్లకు చేరింది.

# మహిళా డిగ్రీ కాలేజీలో ప్రవేశాలు

## 21వ తేదీలోపు దరఖాస్తుకు ఆహ్వానం




ప్రజానావ, నల్లగొండ : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల నల్లగొండ, డిగ్రీ మొదటి సంవత్సరం వివిధ కోర్సుల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం అడ్మిషన్లు కొనసాగుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పవిత్ర వాణి కర్ష తెలిపారు. కళాశాలలో వివిధ కోర్సుల్లో విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 21వ తేదీ లోపు కళాశాలలో సంప్రదించాల్సిందిగా సూచించారు. ఆసక్తి గల ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు పదో తరగతి మెమో, ఇంటర్మీడియట్ మెమో, 2026 జనవరి తర్వాత పొందిన ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఐదు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు, ఆధార్ జిరాక్స్, ఇంటర్మీడియట్ టీసీతో పాటుగా రెండు సెట్ల జిరాక్స్ కాపీస్ తో నేరుగా కళాశాలలో హాజరై అడ్మిషన్లు పొందవచ్చునని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 10:00 నుండి సాయంత్రం 4 గంటల వరకు అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# 30 నుంచి రైతు భరోసా

- తొమ్మిది రోజుల పాటు రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ
- మధిర సభలో విడుదల చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్
- ఏడు రకాల సన్నాలకు బోనస్
- యూరియా కోటా, ధాన్యం కొనుగోళ్లు, మెట్రో విస్తరణపై కేంద్రాన్ని కోరనున్న రాష్ట్ర ప్రభుత్వం
- కేబినెట్ భేటీలు కీలక నిర్ణయాలు తీసుకున్న మంత్రివర్గం

ప్రజానావ, హైదరాబాద్: రాష్ట్ర రైతులకు వానాకాలం పెట్టుబడి సాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. జూన్ 30వ తేదీ నుంచి రైతు భరోసా నిధులను విడుదల చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మధిరలో జూన్ 30న నిర్వహించనున్న రైతు సమ్మేళనంలో సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నారు. అనంతరం వరుసగా తొమ్మిది రోజుల పాటు రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ కానున్నాయి. రైతు భరోసా పథకం కింద రైతులకు ఏడాదికి ఎకరానికి రూ.12 వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుండగా, ఖరీఫ్, రబీ సీజన్లకు విడతల వారీగా ఎకరానికి రూ.6 వేల చొప్పున రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తోంది. ఇదిలా ఉండగా, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఈ నెల 20న రూ.2 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లా తారకేశ్వర్‌లో జరిగే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను విడుదల చేయనున్నారు.

### కేంద్రం కొనుగోలు చేసే ధాన్యాన్నే రాష్ట్రం కూడా..

కేబినెట్ సమావేశం అనంతరం భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ఏడు రకాల సన్న ధాన్యాలకు బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. తెలంగాణ నుంచి కేంద్ర ప్రభుత్వం తగిన స్థాయిలో ధాన్యం కొనుగోలు చేయకపోవడంపై సమావేశంలో ఆందోళన వ్యక్తమైనట్లు మంత్రి వెల్లడించారు. కనీస మద్దతు ధరతో కేంద్రం కొనుగోలు చేసే ధాన్యాన్ని మాత్రమే రాష్ట్రం కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే ఎరువుల కోటాను వెంటనే విడుదల చేయాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు. ఈ అంశాలపై కేంద్ర ప్రభుత్వంతో చర్చించేందుకు త్వరలో ఢిల్లీకి వెళ్లనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ మెట్రో రెండో దశకు అనుమతులు మంజూరు చేయడంతో పాటు ఐఆర్‌ఎఫ్‌సీ నుంచి రావాల్సిన రుణాలను విడుదల చేయాలని కూడా కేంద్రాన్ని కోరనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులకు సహకరించాలని బీజేపీ ఎంపీలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా, ఇకపై డిజిటల్ కేబినెట్ సమావేశాలను నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. జూన్ 21న జరిగే నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు వెల్లడించారు. వీబీజీ-ఆర్‌ఏఎంజీ అంశంపై అధ్యయనం చేసేందుకు మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కేబినెట్ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేసి జూన్ 25లోగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు.

# కబ్జాదారుల భరతం పడతాం

(మొదటిపేజీ తరువాయి)

తీసుకువచ్చామని తెలిపారు. హైడ్రాను కొందరు భూతంలా చిత్రీకరిస్తున్నారని విమర్శిస్తూ, అది పేదల జోలికి వెళ్లదని, కేవలం కబ్జాదారుల భరతం పడుతుందని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా గుర్రంగూడ ఎకో పార్క్‌లో గురువారం నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా హరిత నిధి ఆధ్వర్యంలో నాగలింగం మొక్కను నాటడం తో పాటు రోబోటిక్ ఏనుగును ఆవిష్కరించారు. అనంతరం ఎకో పార్క్ అభివృద్ధి నమూనాను పరిశీలించి, రూ.35.50 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్‌లో రూ.17.84 కోట్లతో చేపట్టనున్న పనులను కూడా ప్రారంభించారు. ఈ సందర్భం గా మాట్లాడిన సీఎం, గుర్రంగూడ ఎకో పార్క్‌ను కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. వనస్థలిపురంలో దేవాదాయ శాఖ భూములు కూడా ఆక్రమణలకు గుర య్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్బీనగర్‌తో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని పేర్కొన్న రేవంత్‌రెడ్డి, సీఎం గా అక్కడి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరి స్తోందని తెలిపారు. కోహెడలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను నిర్మించినట్లు గుర్తుచేశారు.

### గండిపేట టు గౌరెల్లి

మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టును కొందరు అడ్డుకుంటున్నారని సీఎం విమర్శించారు. మూసీ పరీవాహక ప్రాంత ప్రజలకు మెరుగైన జీవన వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల మేర మూసీ అభివృద్ధి పనులు చేపడతామని వెల్లడించారు. సబర్మతి, గంగా రివర్‌ఫ్రంట్‌లకు మించిన స్థాయిలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్న వారిపై విమర్శలు గుప్పించిన సీఎం, రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. హైదరాబాద్ ఢిల్లీ తరహా కాలుష్య సమస్యలను ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం విస్తృతంగా మొక్కల పెంపకాన్ని ప్రోత్స హిస్తోందని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ, నగరాభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని సీఎం స్పష్టం చేశారు.



# రష్యాపై డ్రోన్ దాడులు

మాస్కో: రష్యాపై ఉక్రెయిన్ భారీ స్థాయిలో డ్రోన్ దాడులకు పాల్పడింది. మాస్కోతో పాటు పరిసర ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని వందలాది డ్రోన్లతో విరుచుకుపడింది. ఈ దాడుల నేపథ్యంలో రాజధానిలోని అన్ని ప్రధాన విమానాశ్రయాల్లో విమానాల రాకపోకలను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. నగరవ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. మాస్కో ఆయిల్ రిఫైనరీ సమీపంలో డ్రోన్ దాడులు జరగడంతో భారీ మంటలు చెలరేగాయి. దట్టమైన పొగ వ్యాపించడంతో పరిసర ప్రాంతాల్లో రాకపోకలను అధికారులు నిలిపివేశారు. జోకోవ్స్కీ జిల్లాలోని ఓ అపార్ట్‌మెంట్ భవనం, మాస్కో శివార్లలోని ఓ షాపింగ్ మాల్ సమీపంలో కూడా పేలుళ్లు సంభవించినట్లు సమాచారం. అయితే, ఈ దాడుల్లో ప్రాణనష్టం జరిగిందా లేదా అన్న విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. దాడుల సమయంలో మాస్కోలో అత్యంత రద్దీగా ఉండే షెరెమెట్యేవో విమానాశ్రయంలోని ప్రయాణికులను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. విమాన కార్యక లాపా లపై ఆంక్షలు విధించడంతో అనేక సర్వీసు లు ప్రభావితమయ్యాయి. ఉక్రెయిన్ నుంచి ప్ర యోగించిన 500కు పైగా డ్రోన్లను తమ వైమానిక రక్షణ వ్యవస్థలు విజయవంతంగా అడ్డుకున్నా యని రష్యా రక్షణశాఖ ప్రకటించింది. వీటిలో మాస్కో వైపు దూసుకొచ్చిన 180కుపైగా డ్రోన్లను కూల్చివేసినట్లు తెలిపింది. గత రెండేళ్లలో మాస్కోపై జరిగిన అతిపెద్ద డ్రోన్ దాడి ఇదేనని రష్యా మీడియా పేర్కొంది. కజన్ నగరంలో ఆగ్నేయాసియా దేశాల కూటమి (ఆసియాన్) శిఖరాగ్ర సదస్సు ప్రారంభానికి కొన్ని గంటల ముందు ఈ దాడులు జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో పాటు పలు ఆగ్నేయాసియా దేశాల నేతలు పాల్గొననున్నారు. కాగా, ఈ దాడులకు సంబంధించిన వీడియోను ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

(మొదటిపేజీ తరువాయి)

అధికారులను ఆదేశించారు. మహా లక్ష్మీ పథకం అమలుపై ప్రత్యేక అధ్యయనం చే పట్టాలని సూచించిన మంత్రి, మహిళా సంఘా లకు చెందిన 553 బస్సుల పనితీరుపై నివేదిక సమర్పించాలని అధికారులను కోరారు. రాష్ట్రంలో ప్రస్తుతం నడుస్తున్న 1,050 ఎలక్ట్రిక్ బస్సు ల నిర్వహణపై సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు.

### తిరిగి అవకాశం

ప్రస్తుతం టీజీఎస్‌ఆర్టీసీ వద్ద 10,173 బస్సులు, 38,128మంది ఉద్యోగులు ఉన్నారని, రోజుకు సుమారు 61లక్షల మంది ప్రయాణికులు సంస్థ సేవలను వినియోగిస్తున్నారని మంత్రి తెలిపా రు. పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకా లను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గతంలో తొలగించిన ఉద్యోగుల్లో 244 మందికి ఇప్పటికే తిరిగి ఉద్యోగావకాశం కల్పించినట్లు వెల్లడించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగి శంకర్ కుటుంబానికి రూ.1 కోటి చెక్కును అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే, ఆయన కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించడంతో పాటు ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేసినట్లు చెప్పారు. దక్షిణ భారత రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులతో త్వరలో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

# మైనార్టీల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం

- సంక్షేమం, విద్యాభివృద్ధికి భారీగా నిధుల కేటాయింపు
- ఉర్దూ అకాడమీ స్వర్ణోత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ముషాయిరాలు
- మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణాలను వేగవంతం చేయాలి
- అధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశం

ప్రజానావ, హైదరాబాద్: రాష్ట్రంలోని మైనార్టీల సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందు కోసం బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించామని, అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేస్తున్నామని తెలిపారు. డా.బీఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులతో కలిసి వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఉర్దూ అకాడమీ స్వర్ణోత్సవాల సందర్భంగా హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో ఉర్దూ సంస్కృతిని ప్రతిబింబించేలా భారీ స్థాయిలో 'ముషాయిరా' (కవి సమ్మేళనాలు) నిర్వహించనున్నట్లు భట్టి వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరిగే ప్రధాన కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలను అత్యాధునిక వసతులతో నిర్మిస్తున్నామని, ఇప్పటికే 20 పాఠశాలల నిర్మాణం పూర్తై ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉండగా, మరో 17 పాఠశాలలు నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు వివరించారు. మిగిలిన భవనాల నిర్మాణాన్ని నిర్దిష్ట కాలపట్టిక ప్రకారం వేగవంతంగా పూర్తి చేయాలని భట్టి సూచించారు. మైనార్టీ యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించేందుకు పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందించనున్నట్లు ఆయన తెలిపారు. క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమం కోసం ప్రత్యేకంగా రూ.50 కోట్లు ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నిధులను క్రిస్టియన్ యువత స్వయం ఉపాధికి ప్రోత్సాహకంగా వినియోగిస్తామని చెప్పారు. అలాగే, మైనార్టీ శ్మశానవాటికల చుట్టూ ప్రహరీల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని, ముస్లిం జనాభా అధికంగా ఉన్న ప్రాంతాల్లో కొత్త శ్మశానవాటికల కోసం భూములను గుర్తించాలని జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయనున్న ట్లు తెలిపారు. హైదరాబాద్‌లో జరగనున్న మొహర్రం వేడుకల్లో తొమ్మిదో రోజు నిర్వహించే ప్రత్యేక కార్యక్రమానికి హాజరుకావాలని మంత్రి అజారుద్దీన్ చేసిన ఆహ్వానానికి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందిస్తూ, తప్పకుండా పాల్గొంటానని పేర్కొన్నారు.

### టీజీఎస్పీడీసీఎల్‌లో 'మహిళా శక్తి క్యాంటీన్' పరిశీలన

మింట్ కాంపౌండ్‌లోని టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయ ఆవరణలో ఉద్యోగుల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన 'మహిళా శక్తి క్యాంటీన్‌ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గురువారం సందర్శించి పరిశీలించారు. క్యాంటీన్ ఏర్పాటుకు అయిన వ్యయం, ఉద్యోగులకు కల్పించిన వసతులు, మౌలిక సదుపాయాల గురించి టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్‌ను అడిగి తెలుసుకున్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక స్వావలంబనతో పాటు ఉద్యోగులకు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇటువంటి క్యాంటీన్లను ప్రోత్సహిస్తోందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. క్యాంటీన్‌లో ఏర్పాటు చేసిన మెనూ బోర్డు, ధరల పట్టికను కూడా ఆయన పరిశీలించారు. ఉప ముఖ్యమంత్రి వెంట సింగరేణి సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్, టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ (కమర్షియల్) చక్రపాణి, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ఐటీ) శివాజీ, డైరెక్టర్ (ఆపరేషన్స్) డా. నరసింహా, డైరెక్టర్ (ఫైనాన్స్) కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యూరియా యాప్ తొలగించాల్సిందే

- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ వేముల ప్రశాంత్‌రెడ్డి



ప్రజానావ, నిజామాబాద్ : యూరియా యాప్‌ను తక్షణం తొలగించాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లా వేల్పూర్ ఎక్స్ రోడ్డు వద్ద బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆందోళనకు దిగారు. రైతులు, గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున ఈ నిరసన కార్యక్రమానికి హాజరయ్యారు. మాజీ మంత్రి నేతృత్వంలో జాతీయ రహదారిపై నేతలంతా కలిసి బైఠాయించారు. సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతుల ఉసురు పోసుకునేందు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కొత్త తరహా యూరియా పంపిణీ వ్యవస్థను తీసుకు వచ్చిందని ప్రశాంత్‌రెడ్డి మండిపడ్డారు. దుకాణాల్లో లేని యూరియా బస్తాలు యాప్ ద్వారా ఎలా రైతులకు అందుతాయని ప్రశ్నించారు. యాప్ వల్ల గ్రామాల్లో రైతులు అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. అందు యూరియా యాప్ తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా 'యూరియా యాప్ పోవాలి.. రేవంత్ దిగిరావాలి' అంటూ నినాదాలు చేశారు. రైతులకు తక్షణమే యూరియా అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతులపై కక్ష సాధింపు చర్యలో భాగంగానే యూరియా యాప్ తెచ్చి రైతులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నారని ఆరోపించారు. సకాలంలో రైతుబంధు ఇవ్వక రైతులను ప్రభుత్వం నట్టేట ముంచుతుందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతును రాజును చేసే ఘనత సీఆర్ దక్కిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నా రేవంత్ సర్కార్ పట్టించుకోకపోవడం సిగ్గు చేటన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సకాలంలో రైతులకు ఎరువులు సకాలంలో పథకాలు అందించడంతోపాటు రైతు సంక్షేమం కోరిందని గుర్తు చేశారు.

## అనుమానాస్పద స్థితిలో దంపతుల మృతి

ప్రజానావ, కుమ్రంభీం ఆసిఫాబాద్ : కుమ్రం భీం జిల్లా ఆసిఫాబాద్ మండలంలో అను మానాస్పద స్థితిలో దంపతులు మృతి చెందడం కలకలం సృష్టిస్తోంది. తుంపల్లి గ్రామపంచాయతీ కోసార గ్రామ పరిధిలోని భవానీ నగర్‌లో దారు ణం చోటు చేసుకుంది. బానోత్ రాజు ,సునీత దంపతులు బుధవారం రాత్రి అనుమానాస్పదం గా మృతి చెందారు. ఇద్దరు దంపతులు కొడుకు, కోడలుతో కలిసి భవానీ నగర్‌లో జీవనం కొనసా గిస్తున్నారు. రాత్రి భోజనం అనంతరం భార్యాభ ర్తలు ఇద్దరు ఇంటి బయట వరండాలో పడుకున్నారు. రాత్రి 3 గంటల ప్రాంతంలో కరెంట్ పోవడంతో కోడలు తమ చిన్న పాపను అత్త సునీత దగ్గర పడుకోబెట్టేందుకు వచ్చి నిద్ర నుంచి లేపే ప్రయత్నం చేయగా ఆమె నుంచి స్పందన రాకపోవడంతో చూడగా అప్పటి ఇద్దరు మృతి చెందారు. గతంలో పీరీల విషయంలో గొడవలు జరిగాయని, తమ తల్లిదండ్రులను హత్య చేసి ఉంటారని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆసిఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పార్టీ లైన్ దాటితే క్షమించేది లేదు

- ఎంతటి వారైనా పార్టీకి కట్టుబడి ఉండాల్సిందే
- క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి



ప్రజానావ, హైదరాబాద్ : ఎంతటి వారైనా సరే వారి వ్యక్తిగత సమస్యలను పార్టీపై రుద్ద వద్దని నేతలకు క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి స్పష్టం చేశారు. మీకు ఏమైనా సమస్యలు ఉంటే.. వాటిని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ లేకుంటే రాష్ట్ర వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకెళ్లాలని నేతలకు ఆయన సూచించారు. గురువారం గాంధీ భవన్‌లో మల్లు రవి విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరవుతారన్నారు. కామారెడ్డిలో ఒకరిపై మరొకరు ఫిర్యాదు చేసుకున్నారని వివరించారు. షబ్బీర్ ఆలీకి నోటీసులు జారీ చేశామని చెప్పారు. ఆదివారం కమిటీ ముందు హాజరు కావాలని ఆయనకు సూచించామన్నారు. అందుకు షబ్బీర్ అలీ సానులంగా స్పందించారని తెలిపారు. ముందుగా షబ్బీర్ ఆలీ ఇచ్చిన ఫిర్యాదుపై క్రమశిక్షణ కమిటీ చర్చిందన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న తర్వాత తమ నిర్ణయం ప్రకటిస్తా మని మల్లు రవి వెల్లడించారు. పార్టీ వ్యతిరేకంగా ఎవరు ప్రవర్తించిన క్రమశిక్షణ కమిటీ చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని నేతలకు ఎంపీ మల్లు రవి వార్నింగ్ ఇచ్చారు. పార్టీ క్రమశిక్షణ చైర్మన్, ఎంపీ మల్లు రవిని కలిసి అన్ని విషయాలు వివరించానని కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి వెల్లడించారు. నోటీసులపై లిఖిత పూర్వక సమాధానం ఇచ్చానన్నారు. అన్ని విషయాలు పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని ఆయన్ని కోరినట్లు చెప్పారు.

## అంబేద్కర్ నగర్ సమస్యలపై అధికారులకు వినతి

- ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలన



ప్రజానావ, ఖైరతాబాద్ : ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షుడు కాటూరి రమేష్, బస్తీ అధ్యక్షురాలు మంజులతో కలిసి అంబేద్కర్ నగర్, రోడ్ నెం. 9 ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిశీలించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న వెంటనే సంబంధిత అధికారి హరిబాబు అంబేద్కర్ నగర్‌కు చేరుకుని ప్రాంతంలోని సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టి, ఒకటి నుంచి రెండు రోజుల్లో వాటిని పూర్తి చేస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాటూరి రమేష్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, స్థానికులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కే. శ్రీనివాస్, పి. ఉపేంద్ర, కే. చంద్రమ్మ, సి. విజయరావు, పి. లక్ష్మి , వి. మధు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగలను మోసం చేసిన రేవంత్

- ఉద్యోగాల పేరుతో ఆశపెట్టి చేతులెత్తేశారు
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



ప్రజానావ, వరంగల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలే లక్ష్యంగా పోటీ పరీక్షలకు సన్నదమవు తున్న విద్యార్థి, నిరుద్యోగులను ఉద్యోగార్థులుగా తీర్చిదిద్దేందుకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాష్ రెడ్డి చే ప్రత్యేకంగా రూపొందించిన యాపస్‌ను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, గండ్ర రమణా రెడ్డి చేతుల మీదుగా హన్మకొండలోని అంబేద్కర్ భవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. సీఆర్ ప్రభుత్వంలో అన్ని శాఖల్లో కలిపి లక్షా 67 వేల ఉద్యోగాలు ఇచ్చింది. పరోక్షంగా ప్రయివేటు రంగంలో స్వాతంత్య భారత దేశంలో ఎన్నడూ లేని విధంగా ఉద్యోగాలు కల్పించారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఉన్న ప్రయివేటు కంపెనీలు తరలి వెళ్లే పరిస్థితి వచ్చి ఎక్కడా ఉద్యోగ కల్పన జరగడకపోవడం దుర్మార్గం అన్నారు. ప్రతి రెండేళ్లకోసారి పోలీస్ ఉద్యోగాలను భర్తీ చేసుకోవడం బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక అనవాయితీగా ఉండేది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 30 నెలల కావొస్తున్నా ఒక్క పోలీస్ ఉద్యోగ నోటిఫిషన్ ఇవ్వలేదని మండిపడ్డారు. విద్యారంగాన్ని సైతం నిర్వీర్యం చేసే కుట్ర సాగుతుంది. ఇప్పటి వరకు ఏ ఒక్క యూనివర్సిటీలో డా అధ్యా పక పోస్టులు భర్తీ చేయడం లేదు. ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి అని నోటి కొచ్చిన హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే ప్లేట్ పిరాయిం చారని మండిపడ్డారు. నిరుద్యోగులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఉన్నత విద్యావం తుడు నిరుద్యోగ యువత సమస్యలు నిత్యం వారు పడే కష్టాలు చూసే వ్యక్తి కాబట్టి మీ అందరి కోసం యాప్‌ను రూపొందిం చిన ఉచితంగా మీకు అందించడం నిజంగా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, ఆర్ట్స్ అండ్ సైన్స్ ప్రొఫెసర్ తిర్నారి శేషు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సుకుమార్, ప్రముఖ న్యూరో వైద్యులు నవీన్ తదితరులు పాల్గొన్నారు



## సన్నవడ్లకు పెరుగుతున్న ధరలు

- సముద్రం మార్కెట్లో పెరిగిన కొనుగోళ్లు

ప్రజానావ, మహబూబాబాద్ : సన్న ధాన్యానికి మద్దతు పెరుగుతోంది. మార్కెట్లలో మద్దతు ధరలను మించి ధరలు పెంచి కొనుగోళ్లు చేస్తున్నారు. ఈయేడు సరిగా పంటలు పండకపోతే ధరలు పెరుగుతాయన్న భావనలో వ్యాపారులు ఉన్నారు. మహబుబాబాద్ జిల్లా సముద్రం వ్యవసాయ మార్కెట్లో ధాన్యం ధర ఈ సీజన్‌లో అత్యధికంగా క్వింటాకు రూ.2,906 నమోదైంది. గత 15 రోజులుగా ఈ మార్కెట్‌లో ఆర్ఎన్ఆర్ రకం వడ్లరేట్ రోజురోజు పెరుగుతోంది. స్థానిక మార్కెట్‌కు ఈ–వేలం'లో క్వింటాకు గరిష్ఠంగా రూ.2,906, కనిష్ఠంగా రూ.2, 226, సగటున రూ.2,589 ధరలతో వ్యాపారులు ఖరీదులు చేశారు. ధాన్యానికి ప్రభుత్వ కనీస మద్దతు ధర క్వింటాకు రూ.2,389 ఉండగా, ఈ సీజన్‌లో అంతకంటే ఎక్కువగానే మార్కెట్లో ధరలు ఉన్నాయి. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా ఉంటాయనే కారణాలతో వ్యాపారులు నిల్వ చేసేందుకు మార్కెట్లో ధాన్యం ఖరీదులు పెంచారు. ఈ క్రమంలో దేశీయంగా ధాన్యానికి డిమాండ్ ఏర్పడడంతో మార్కెట్లో ఈ సీజన్‌లో గత 15 రోజులుగా ధాన్యం సగటు ధర పెరుగుతూ వస్తోంది. ఈ నెల 1న ధాన్యం సగటు ధర రూ.2,475 నుంచి రూ.2,495 వరకు ఉన్నాయి. ఆ తర్వాత ఈనెల 4న సగటు ధర రూ.2, 589, 5న రూ.2636, 8న రూ.2,689, 9న రూ.2,729గా నమోదయ్యాయి. తాజా గా గరిష్ఠ ధర రూ.2,900 మార్కు దాటడం విశేషం.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఆందోళన

- బీఆర్ఎస్‌వీ విద్యార్థి నాయకుల ముందస్తు అరెస్ట్

ప్రజానావ, సూర్యాపేట : ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని, పాఠశా లల్లో కనీస వసతులు కల్పించలాని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ విద్యార్థి సంఘం పిలుపుని చ్చింది. ఈ నేపథ్యంలో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా వేకువజాము నుంచే బీఆర్ఎస్‌వీ విద్యార్థి నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్‌లకు తరలిస్తున్నారు. బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ క్లలెట్లపల్లి శోభన్ బాబుతో పాటు విద్యార్థి నాయకులను అరెస్ట్ చేసి సూర్యాపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా? పోలీసులు దుర్మార్గంగా వ్యవహరిస్తూ విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని శోభన్ బాబు మండిప డ్డారు. ప్రశ్నించినా, నిలదీసినా సులు పెట్టడం, అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. సులకు, అరెస్టులకు భయపడే ప్రస్త లేదని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేసే వరకు నిరంతరం ప్రజల తరఫున ప్రశ్నిస్తామన్నారు.

# బీఆర్ఎస్ పాలనలో జిల్లాకు ఒరిగిందేమీ లేదు

- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు
- కేటీఆర్ విమర్శలు నిరాధారం
- ఖమ్మం జిల్లాను అభివృద్ధిలో నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం



ప్రజానావ, పాలేరు : బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఖమ్మం జిల్లాకు చెప్పుకోదగ్గ అభివృద్ధి జరగలేదని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు విమర్శించారు. నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల నిర్వహించిన సమావేశంలో ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. కేటీఆర్ చేసిన ఆరోపణలు ప్రజలు అసహ్యించుకునే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలో ముగ్గురు మంత్రుల నేతృత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని, ఖమ్మం జిల్లాను రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఆదర్శంగా నిలిపే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధిని బీఆర్ఎస్ నాయకులు చూడలేకపోతున్నారని విమర్శించారు. కేటీఆర్ జిల్లాలోని ఏ గ్రామానికైనా వెళ్లి ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను కలిస్తే వాస్తవ పరిస్థితులు తెలుస్తాయని అన్నారు. అభివృద్ధి అంశాలపై ఎప్పుడైనా బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. పాలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం శంకుస్థాపనలకే పరిమితమైన పలు పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పూర్తి చేస్తున్నారని చెప్పారు. తాము ప్రారంభించిన పనులను కూడా పూర్తి చేయలేని బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని వ్యాఖ్యానించారు. ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గుర్తించి బాధ్యతాయుతంగా మాట్లాడాలని బీఆర్ఎస్ నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, బచ్చలకూరి నాగరాజు, జారిపోతుల అంజనీ, శాఖమూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిపై ప్రశ్నిస్తే ఎదురు దాడులా?

- సమాధానం చెప్పకుండా తప్పించుకోలేరు
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై కొప్పుల ఫైర్



ప్రజానావ, కరీంనగర్ : ధాన్యం కొనుగోళ్లు, సంక్షేమ హాస్టళ్ల టెండర్లలో భారీ అవినీతి జరిగిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. ఈ విషయాలపై సమాధానం చెప్పకుండా వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు. ధర్మపురి నియోజకవర్గం లోని ఇసుక రీచ్‌లు మాయమయ్యాయ న్న అంశం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఈ మేరకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు నిజంగా ధైర్యం ఉంటే మంత్రి పదవికి రాజీనామా చేసి ప్రజల ముందుకు రావాలని సవాల్ విసిరారు. మంత్రి పదవికి రాజీనామా చేయడం అంత సులభమైన విషయం కాదని, ఎన్నో కష్టాలు పడి ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచిన లక్ష్మణ్‌కు రాజీనామా చేసే ధైర్యమే లేదని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలు, అవినీతి ఆరోపణలపై సమాధానాలు చెప్పలేక వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. హరీశ్‌రావును 'దొర' అంటూ కులాన్ని ప్రస్తావిస్తూ రాజకీయాలు చేస్తున్నావా? అంటూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఆర్ హాయాంలో కరోనా లాంటి క్లిష్ట పరిస్థితుల్లో సైతం ఏనాడు ఆపలేదని గుర్తు చేశారు. రైతు భీమా ప్రీమియం గడువు పూర్తయి నాలుగు నెలలు అయిందని, రైతులు చనిపోతే ఆ కుటుంబాల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. డిస్కం పేరుతో రైతులకు విద్యుత్తు కోతను తీసుకురానున్నారని ఆరోపించారు. రిజర్వాయర్లు, మెయిన్ కెనాల్స్ పూర్తి చేసి వేల ఎకరాలకు నీరిచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వముదేనని, పిల్ల కాలువలు పూర్తి చేస్తే మరిన్ని ఎకరాలకు నీరు అందించవచ్చన్నారు. అడుగడుగునా రైతులను వేధిస్తున కాంగ్రెస్ కి ఎవరైనా ఓటు వేస్తారా అంటూ ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులపై సులు పెట్టి వేధిస్తున్న కాంగ్రెస్ ఓటమి అంచున ఉందన్నారు. తెలంగాణ బాగుండాలంటే బీఆర్ఎస్ మళ్లీ గెలిచి సిఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆయన అన్నారు.



## ఫిలింనగర్‌లో ఘనంగా గృహప్రవేశం

- శంకర శాస్త్రి నూతన గృహప్రవేశంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

ప్రజానావ, ఖైరతాబాద్ : ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఫిలింనగర్ డివిజన్, దీన్ దయాల్ నగర్ బస్తీలో నిర్వహించిన దైవ సన్నిధానం రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయ పంతులు శంకర శాస్త్రి నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొని శంకర శాస్త్రి కుటుంబ సభ్యులకు శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు లంకాల దీపక్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లె వీణ రెడ్డి, ఫిలింనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ముద్దంగుల శ్రీనివాస్, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు వల్లేపు శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు మేకల గణేష్ యాదవ్, ఖైరతాబాద్ నియో జకవర్గ బీజేవైఎం కన్వీనర్ దండగుల శేఖర్ పాల్గొ న్నారు. అదేవిధంగా బీజేపీ సీనియర్ నాయకుడు బోయ రామాంజనేయులు, ఫిలింనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి గుంటి ఆనంద్ సాగర్, బీజేవైఎం అధ్యక్షుడు మంజల నరసింహ, కిసాన్ మోర్చా అధ్యక్షుడు పురుషోత్తం, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి హరీష్ ముదిరాజ్, మహిళా మోర్చా నాయకురాలు పారిజాతం, పోలింగ్ బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ముద్దంగుల భీమయ్య, ముద్దంగుల రాజు, మార్ల అంజి, మక్కల రాంబాబు తదితరులు నాయకుడు శంకర శాస్త్రి కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేసి, గృహప్రవేశ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించి నందుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు హాజరయ్యారు.

## వర్షాలు సమృద్ధిగా కురవాలని పూజలు

ప్రజానావ, ఆదిలాబాద్ : ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం రాంపూర్‌లో ఆదివాసులు అకాడి పండుగను గురువారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామ సమీపంలోని శివారులో వన దేవతకు సాంప్రదాయ పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పశువులకు కొత్తగా చిగురించిన మేతను తినిపించారు. వర్షాలు సమృద్ధిగా కురువాలని , పంట దిగుబడి రావాలని, మూగజీవాలకు, పశు కాపర్లకు విష జంతువుల నుంచి ఎలాంటి హాని కలుగకుండా రక్షణ కల్పించాలని వన దేవతకు వేడుకున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ హెచ్ కె జంగు పటేల్, దేవారి రూప్ దేవ్, జగ్గేరావు, సీతారాం, దేవ్ రావు, పాండు, దాదిరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





## హరిత తెలంగాణ మహా సంకల్పం

- మొక్కలు నాటిన ఎమ్మెల్యే రాగమయి

ప్రజానావ, పెనుబల్లి : పెనుబల్లి మండలంలోని రామచంద్రపురం గ్రామ పంచాయతీ పరిధిలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచంద్రపురం అటవీ ప్రాంతంలో ఎమ్మెల్యే మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటుకున్నారు. అనంతరం లంకపల్లి పాఠశాల విద్యార్థినిలతో కలిసి మొక్కలు నాటుతూ పచ్చదనం ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో మొక్కలు, చెట్ల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. భావితరాలకు మనం అందించే అత్యంత విలువైన సంపద పచ్చని చెట్లు, పరిశుభ్రమైన పర్యావరణమేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో పెనుబల్లి తహసీల్దార్ (ఎంఆర్వో), సబ్ ఇన్స్పెక్టర్‌తో పాటు పలువురు అధికారులు మొక్కలు నాటారు. అలాగే మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పంది వెంకటేశ్వరరావు, రామచంద్రపురం గ్రామ సర్పంచ్ ఎస్.కే. రిజ్వానా కరీముల్లా, లంకపల్లి సర్పంచ్ రాజా, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు. అటవీ శాఖ తరపున సత్తుపల్లి సబ్ డీఎఫ్‌వో, ఎఫ్ఆర్‌వో మల్లయ్య, ఎఫ్‌డీవో, డీఆర్‌వో, సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు, ఇతర శాఖల సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని వన సంరక్షణకు తమ మద్దతు తెలిపారు.


ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
విలేకరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాల్లో వేగంగా విస్తరిస్తున్న తెలుగు దినపత్రిక ప్రజానావలో పని చేయుటకు మా సంస్థ ఆహ్వానం పలుకుతోంది
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లో పనిచేయుటకు విలేకరులు కావలెను.
మండలాలు, అర్బన్, పట్టణ కేంద్రాల్లో పనిచేసే వారికి కనీస అర్హత ఇంటర్మీడియట్
స్టాఫ్ రిపోర్టర్, ఆర్‌సీ ఇన్‌చార్జీలకు కనీస అర్హత డిగ్రీ ఉండాలి
మీ బయోడేటాను ఇప్పుడే ఈ నెంబర్లకు వాట్సాప్ చేయండి
9948433277, 9014966169



# విద్యారంగంలో మార్పులు రావాలి

తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభం ఒక గొప్ప ముందడుగనే చెప్పాలి. అందరికీ విద్య అన్నది ప్రభుత్వ పరంగా చేపట్టడం ఆహ్వా నించదగ్గ విషయం. విద్య,వైద్యం విషయంలో కఠిన నిర్ణయాలు తీసు కుంటే ఓ ఐదేళ్లలో గణనీయమైన మార్పులు తీసుకుని రావచ్చు. గ్రా మస్థాయి వరకు ప్రాథమిక విద్య, ప్రాథమిక వైద్యం అందితే ప్రజలకు అంతకు మించి కావాల్సింది లేదు. కులాలు, మతాల వారీగా హాస్ట ళ్లు, స్కూళ్ల వల్ల సమాజంలో అసమానతలు పెరిగాయి.


తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభం ఒక గొప్ప ముందడుగనే చెప్పాలి. అందరికీ విద్య అన్నది ప్రభుత్వ పరంగా చేపట్టడం ఆహ్వా నించదగ్గ విషయం. విద్య,వైద్యం విషయంలో కఠిన నిర్ణయాలు తీసు కుంటే ఓ ఐదేళ్లలో గణనీయమైన మార్పులు తీసుకుని రావచ్చు. గ్రా మస్థాయి వరకు ప్రాథమిక విద్య, ప్రాథమిక వైద్యం అందితే ప్రజలకు అంతకు మించి కావాల్సింది లేదు. కులాలు, మతాల వారీగా హాస్ట ళ్లు, స్కూళ్ల వల్ల సమాజంలో అసమానతలు పెరిగాయి. ఇదే విషయా న్ని పదేపదే ప్రస్తావిస్తున్న సిఎం రేవంత్ ఓ మంచి అడుగు వేశారనే చెప్పాలి. అయితే ఇదొక్కటే సరిపోదు. రేవంత్ రెడ్డి పదవీ కాలంలో రెండున్నరేళ్లు పూర్తయ్యాయి. ఇంకా రెండేళ్ల పదవీకాలం మాత్రమే ఉంది. కనీసం ఉన్న స్కూళ్లనయినా బాగుచేసి, హాస్టళ్లను స్కూళ్లకు అనుసంధానం చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టాలి. కెసిఆర్ హయాం లో కెజి టూ పిజి అని ప్రగల్భాలు పలికారు. కానీ దానిని ఏనాడు పట్టాలకు ఎక్కించలేక పోయారు. ఆనాడే చేసివుంటే పదేళ్లలతో తెలం గాణ విద్యావ్యవస్థ రూపురేఖలు మారి ఉండేవి. ఇప్పటికైనా కామన్ విద్యావిధానం తీసుకుని రావాలి. అందరికీ ఒచోట విద్యను తీసుకుని వస్తే ప్రైవేట్ స్కూళ్ల దోపిడీ డా తగ్గుంది. గ్రామాల్లో డా సామాన్య జనం నేటికీ అప్పులు చేసి పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపుతు న్నారు. దీనిని తక్షణం నిరోధించాలి. ఈ దోపిడీని అరిక ట్టాలి. స్కూళ్లను అభివృద్ధి చేయడం వల్ల సమాజాంలో కులాల మధ్య అంతరాన్ని తొలగించడంతో పాటు, కుటుంబాల ఆర్థిక వ్యవస్థ ను చక్కదిద్దవచ్చు. ప్రైవేట్ దోపిడీని అరికట్టవచ్చు. అలాగే ఏకీకృత విద్యకు కృషి చేయాలి. విద్యా వివక్షను రూపుమా పాలంటే కామన్ స్కూల్ విధానం వెంటనే అమలు చేయాల్సి ఉం ది. తెలంగాణ పబ్లిక్ స్కూల్ కాన్సెప్టను సీఎం తప్పనిసరిగా అమ లు చేయగలిగితే అతిపెద్ద విజయం సాధించినట్లుగా చెప్పవచ్చు. అలా కాకుండా తెలంగాణ పబ్లిక్ స్కూల్, యంగ్ ఇండియా ఇం టిగ్రేటెడ్ స్కూళ్ల పేరుతో ప్రభుత్వం ఎన్ని సంస్కరణలు ప్రవే శపెట్టినా లాభం ఉండదు. ఎంతగా డబ్బులు ఖర్చు చేసినా అత్య ధిక విద్యార్థులున్న ప్రైవేటు విద్యా సంస్థలను నియంత్రించ కుం డా, ప్రభుత్వ బడులను సంస్కరించకుండా ముందుకు సాగితే సత్ఫలితాలు సాధించలేం. ప్రభుత్వ బడికి గతంలో ఉన్న ఇమేజ్ తీసుకుని రావాలంటే ప్రైవేటుకు దీటుగా ఉన్నాయన్న భరోసా కల్పించాలి. అందుకు గట్టి కృషి చేయాలి. నాణ్యమైన ఉచిత విద్య ప్రభుత్వ బడిలో దొరుకుతుందనే గట్టి నమ్మకం మాత్రమే ప్రభుత్వ విద్యా సంస్థలలో నమోదు పెంచుతుంది. కాబట్టి పాల కులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే గ్రామాల వారీగా ఏకీకృత కామ న్ పాఠశాల వ్యవస్థకు రూపకల్పన చేయాలి. అంతేగాక ఇబ్బడి ముబ్బడిగా కనీస వసతులు లేకుండా నడుస్తున్న ప్రైవేటు విద్యా సంస్థలను నిషేధించాలి. లేదా నియంత్రణ చర్యలు చేపట్టాలి. ఇలా చేయగలిగితే సిఎం రేవంత్ ర ఎడ్డి ఆశించిన ఫలితాలు వస్తాయి. అంతరాలు లేని శాస్త్రీయ విద్య అందరికీ అందుబాటు లోకి వస్తుంది. కామన్ స్కూల్ విధానం మాత్రమే ప్రజలకు ఏకైక విద్యా ప్రత్యామ్నాయంగా గుర్తించి ముందుకు సాగేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానం దోహదపడుతుంది. గ్రామాల్లో నర్సరీ నుంచి ఇంటర్ వరకు తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో ఒ స్కూల్ ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలి. తెలుగు మీడియం అయినా ఆంగ్లబోధన కూడా తప్పనిసరి చేయాలి. స్పోకెన్ ఇంగ్లీష్‌తో దీన్ని అధిగమించవచ్చు. ఇప్పుడు విద్యారంగానికి ఖర్చు చేస్తున్న నిధులతోనే ఏకీకృత విద్యను అందుబాటులోకి తీసుకుని రావచ్చు. అక్కడే విద్యార్థులు బ్రేక్ ఫాస్ట్ మొదలు, మధ్యాహ్నా భోజనం అందించాలి. ఇంటి నుం చి పిల్లలు స్కూలుకు వచ్చేలా అవసరమైతే ట్రాన్స్‌పోర్టు డా ఏర్పాటు చేయాలి. ఇది కుల, మత వైషమ్యాలు లేని విద్యా వ్యవస్థకు పునాది వేయగలదు. ఒక మండల ంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ లాంటి స్కూల్ ఉంటే ఆ చుట్టుపక్కల విద్యార్థులంతా స్కూ ల్ బస్సుల్లో వచ్చి పోయేలా సౌకర్యాలు కల్పించాలి. దీనివల్ల పిల్లలు తల్లిదండ్రుల సమక్షంలోనే పెరగగలరు. హాస్టళ్లలో పడి బాల్యం కోల్పో కుండా చూడగలం. తల్లిదండ్రుల అజమాయిషీలో వారికి ఖర్చు లేకుం డా అంతా ప్రభుత్వ కనుసన్నల్లో విద్యను నేర్చుకోగలరు. ఇలా కిలోమీ టరు నుంచి ఐదు కిలోమిటలర్ పరిధి వరకు పిల్లలకు స్కూలును అం దుబాటులోకి తీసుకుని రావడం ద్వారా సంక్షేమ హాస్టళ్ల బాధ తప్పు తుంది. అభివృద్ధి చెందిన అమెరికా, బ్రిటన్ లాంటి దేశాల్లో సైతం ఏకీకృత పాఠశాల వ్యవస్థ ప్రభుత్వ రంగంలోనే విస్తృ తంగా అభివృద్ధి చెందింది. మన దేశంలో నియంత్రణ, నియమాలు లేకుండా విచ్చల విడిగా ప్రైవేటు పాఠశాల వ్యవస్థను అనుమతించడం వల్ల విద్యావ్య వస్థ వెర్రితలలు వేసింది. అవసరాలకు మించి ప్రైవేటు పాఠశాలల ఏర్పాటు తో ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ దెబ్బ తింటోంది. తెలంగాణ లో ఇప్పటి నాలుగు వేల పాఠశాలలు మూతపడ్డాయని అంటున్నారు. 19లక్షల విద్యార్థులు ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుతుంటే, 36 లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు విద్యా సంస్థలలో చదువుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. మనకు ఇంగ్లీష్ లేనిదే ముద్ద దిగదు. సామాన్యులుడా తమ పిల్లలు ఇంగ్లీషులో మాట్లాడా లని అనుకుం టారు. అందుకు ప్రభుత్వ స్కూళ్లలో స్పోకెన్ ఇంగ్లీష్ తప్పనిసరి చేయాలి. ఎల్‌కెజి నుంచే అది మొదలు కావాలి. మీడియం తెలుగు అయినా స్పోకెన్ ఇంగ్లీష్ ఉంటే పిల్లలు కూడా పెద్దయ్యాక బెరకు లేకుండా దూసుకు పోగలరు. ఇవన్నీ గమనించి విద్యారంగాన్ని పటిష్టం చేసే చర్యలకు అడుగులు వేస్తే విద్యారంగంలో విప్లవం సాధించగలం.

మనకు ఇంగ్లీష్ లేనిదే ముద్ద దిగదు. సామాన్యులుడా తమ పిల్లలు ఇంగ్లీషులో మాట్లాడా లని అనుకుం టారు. అందుకు ప్రభుత్వ స్కూళ్లలో స్పోకెన్ ఇంగ్లీష్ తప్పనిసరి చేయాలి. ఎల్‌కెజి నుంచే అది మొదలు కావాలి. మీడియం తెలుగు అయినా స్పోకెన్ ఇంగ్లీష్ ఉంటే పిల్లలు కూడా పెద్దయ్యాక బెరకు లేకుండా దూసుకు పోగలరు.

EDITORIAL

## ఏసీబీకి చిక్కిన విద్యుత్ శాఖ ఏఈ

- కేసు నమోదు కాకుండా చూస్తానంటూ రూ.25 వేల డిమాండ్
- డీఏ బొల్లారం కార్యాలయంలో ఏసీబీ సోదాలు



**ప్రజానావ, సంగారెడ్డి :** కేసు నమోదు కాకుండా చూస్తానంటూ రూ.25 వేల లంచం డిమాండ్ చేసిన విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కాడు. జిన్నారం మండలం ఐడీఏ బొల్లారం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఈ రామకృష్ణారెడ్డిని గురువారం లంచం స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. సమాచారం ప్రకారం, ఇటీవల బొల్లారం పరిధి లోని పీపీఆర్ ఆసుపత్రి సమీపంలో ఓ కారు విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్ట దంతో అది ధ్వంసమైంది. దీంతో విద్యుత్ కాంట్రాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసు కేసు నమోదు కాకుండా చూసేందుకు ఏఈ రామకృష్ణారెడ్డి రూ.25 వేల లంచం కోరినట్లు తెలుస్తోంది. దీంతో బాధిత కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించగా, వారి సూచనల మేరకు గురువారం లంచం ఇస్తున్న సమయంలో అధికారులు మెరుపుదాడి నిర్వహించి ఏఈని పట్టుకున్నారు. అనంతరం ఏసీబీ అధికారులు ఐడీఏ బొల్లారం విద్యుత్ కార్యాలయంలో సోదాలు నిర్వహించి సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడొద్దు

- ఆహార భద్రత నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు
- కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్
- ప్రతి వారం హోటళ్లు, బేకరీలపై ముమ్మర తనిఖీలు



**ప్రజానావ, నాగర్‌కర్నూల్ :** జిల్లాలో ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన ఆహార పదార్థాలు అందేలా ఆహార భద్రత ప్రమాణాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. ఆహార భద్రత నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రతి వారం ముమ్మర తనిఖీలు నిర్వహించాలని సూచించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ఫుడ్ సేఫ్టీ సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొని జిల్లాలో ఆహార భద్రత పరిస్థితులు, తనిఖీల పురోగతి, ఆహార నమూనాల సేకరణ, నిబంధనల అమలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం అత్యంత ప్రాధాన్యమైన అంశమని, ఆహార పదార్థాల తయారీ, నిల్వ, విక్రయాల్లో ఎలాంటి నిర్లక్ష్యాన్నీ సహించబోమని స్పష్టం చేశారు. జిల్లాలోని హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, స్వీట్లు తయారీ కేంద్రాలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, కూల్‌డ్రింక్స్ విక్రయ కేంద్రాలు సహా అన్ని ఆహార వ్యాపార సంస్థలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రతి వారం హోటళ్లు, బేకరీల నుంచి ఆహార నమూనాలు సేకరించి ప్రయోగశాలకు పంపించాలని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిణి శ్రీలతకు సూచించారు. నమూనాల పరీక్షల్లో నాణ్యత లోపాలు, కల్తీ లేదా నిబంధనల ఉల్లంఘనలు గుర్తిస్తే సంబంధిత యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పరిశుభ్రత లేని వాతావరణంలో వ్యాపారాలు నిర్వహిస్తున్న హోటళ్లు, బేకరీలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, వంటశాలలు, ఆహార నిల్వ గదులు, తాగునీటి సదుపాయాలు, నిల్వ విధానాలు, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలను తనిఖీల్లో తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశించారు. గడువు ముగిసిన ఆహార పదార్థాలు, నాసిరకం నూనెలు, హానికర రసాయనాలు లేదా రంగులను వినియోగిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమన్నారు. అన్ని ఆహార వ్యాపార సంస్థలు తప్పనిసరిగా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనలు పాటించాలని, చెల్లుబాటు అయ్యే లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు కలిగి ఉండాలని సూచించారు. లైసెన్సులు లేకుండా నిర్వహిస్తున్న వ్యాపార సంస్థలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. వినియోగదారుల్లో ఆహార భద్రతపై అవగాహన పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలని, ఆహార పదార్థాలు కొనుగోలు చేసే సమయంలో తయారీ తేదీ, గడువు తేదీ, నాణ్యత ప్రమాణాలను పరిశీలించాలని ప్రజలకు సూచించాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఆహార భద్రత ప్రమాణాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి వారం తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని, వాటిపై క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తామని కలెక్టర్ వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిణి శ్రీలత, జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారిణి దమయంతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎన్నికలు వచ్చినా బీఆర్‌ఎస్‌దే విజయం

- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర
- కాంగ్రెస్ పాలనలో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- కేసీఆర్ నాయకత్వానికే ప్రజల మద్దతు



**ప్రజానావ, ఖమ్మం :** రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కారణంగా అస్తవ్యస్త పరిస్థితులు నెలకొన్నాయని, అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర విమర్శించారు. భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కొత్తగూడెంలో గురువారం సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్), పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆరోపించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని పక్కనబెట్టి రాజకీయ ప్రయోజనాలపైనే దృష్టి సారిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులే ప్రస్తుతం కనిపిస్తున్నాయని, కాంగ్రెస్ నాయకులు వాటికే రంగులు వేసి ప్రారంభోత్సవాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రైతుబీమా పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని, రైతు భరోసా అమలులో కూడా నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని అన్నారు. రైతులు యూరియా కోసం రోజుల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్లు లేక నిరుద్యోగ యువత నిరాశలో ఉందని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు విశేష కృషి చేశారని కొనియాడారు. కొత్తగూడెంను రైల్వే డివిజన్‌గా ప్రకటించాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. సమగ్ర ఓటర్ల జాబితా సవరణ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఓట్ల తొలగింపునకు ప్రయత్నిస్తోందని ఆరోపించిన రవిచంద్ర, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కుపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు ఓటర్లతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ ప్రజాస్వామ్య హక్కులపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజలు మరోసారి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దిండిగల రాజేందర్, కిలారి నాగేశ్వరరావు, వనమా రాఘవేంద్రరావు, కాపు సీతామహాలక్ష్మి, వేల్పుల దామోదర్, కాపు కృష్ణ, బండారు రుక్మేందర్, బాదావత్ శాంతి, కార్పొరేటర్లు గోవాడ గుణచరిత్, వేల్పుల వీరమ్మ, సింధు తపస్వి, మధుచంద్, రాంబాబు, మల్హోత్రా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## జలాశయాల్లో పెరుగుతున్న నీటి నిల్వలు

- జూరాల, శ్రీశైలం జలాశయాలకు స్వల్ప వరద ప్రవాహం

**ప్రజానావ, నాగర్‌కర్నూల్ :** కృష్ణానది పరివాహక ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల ప్రభావంతో జూరాల, శ్రీశైలం జలాశయాలకు గురువారం ఉదయం స్వల్పంగా వరద ప్రవాహం కొనసాగింది. ప్రాజెక్టు అధికారుల వివరాల ప్రకారం, ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు 1,473 క్యూసెక్కుల వరద నీరు చేరుతోంది. ప్రాజెక్టు గరిష్ట నీటిమట్టం 1,045 అడుగులు కాగా, ప్రస్తుతం 1,041.20 అడుగులుగా నమోదైంది. గరిష్ట నీటి నిల్వ సామర్థ్యం 9.657 టీఎంసీలకు గాను ప్రస్తుతం 4.726 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జూరాల ప్రాజెక్టు నుంచి నెట్టెంపాడు ఎత్తిపోతల పథకానికి 1,500 క్యూసెక్కులు, భీమా ఎత్తిపోతల పథకానికి 1,192 క్యూసెక్కుల నీటిని ఎత్తిపో స్తున్నారు. అదేవిధంగా, నీలం సంజీవరెడ్డి శ్రీశైలం జలాశయానికి 6,759 క్యూసెక్కుల వరద నీరు చేరుతోంది. ప్రాజెక్టు గరిష్ట నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 821.70 అడుగులుగా ఉంది. గరిష్ట నీటి నిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలకు గాను ప్రస్తుతం 42.0842 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. సుంకేసుల ప్రాంతం నుంచి వస్తున్న ప్రవాహంతో శ్రీశైలం జలాశయానికి నీటి రాక కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు.



## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ఆర్‌అండ్‌ఆర్ కమిషనర్

- తీర్థప్రసాదాలు అందజేసిన అర్చకులు

**ప్రజానావ, భద్రాచలం :** ఆర్‌అండ్‌ఆర్ కమిషనర్ శివకుమార్ ఐఏఎస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ గురువారం భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనార్థం ఆలయానికి చేరుకున్న వారిని దేవస్థానం పర్యవేక్షకుడు సాయిబాబా, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బలిపీఠం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, గర్భాలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారికి ప్రత్యేక అర్చనలు చేశారు. అలాగే లక్ష్మీ తాయారు అమ్మవారు, శ్రీ ఆంజనేయస్వామిని కూడా దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారి పట్టు వస్త్రాలను అందజేసి, ఆలయ విశిష్టతను వివరించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డిప్యూటీ తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, అర్చకులు, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

- భద్రత, సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి
- అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చర్యలు
- కలెక్టర్ కె. హైమావతి




**ప్రజానావ, సిద్దిపేట :** జిల్లాలో నిర్వహించనున్న యూజీ నీట్–2026 పరీక్షను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో నిర్వహించిన జూమ్ సమావేశంలో ఆమె పరీక్ష ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యూజీ నీట్–2026 దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకమైన పరీక్ష అని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 723 మంది, అజంపుర ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 216 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానుండగా, మొత్తం 939 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. ఈ నెల 21న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అభ్యర్థులను ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తామని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబోమని, అభ్యర్థులు అడ్మిట్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటో, ఒరిజినల్ ఫోటో ఐడీ, ట్రాన్స్‌పరెంట్ వాటర్ బాటిల్ మాత్రమే తీసుకురావాలని సూచించారు. పరీక్ష నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్‌తో పాటు సిట్టింగ్ మేజిస్ట్రేట్‌ను నియమించినట్లు చెప్పారు. ప్రతి పరీక్ష గదిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు తగిన పోలీసు బందోబస్తు కల్పించినట్లు వెల్లడించారు. పరీక్ష రాసే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ఫర్నిచర్ తదితర సౌకర్యాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య పరీక్షలను నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్వో నాగరాజమ్మ, కలెక్టరేట్ ఏవో రాజ్‌కుమార్, పరీక్ష కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి పార్టీ సిద్ధాంతాలు చేరాలి

- మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి
- బీఆర్ఎస్ బలోపేతానికి బీఎల్‌ఏలు, డిజిటల్ సభ్యత్వమే కీలకం



**ప్రజానావ, సూర్యాపేట :** బీఆర్ఎస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంలో బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్‌ఏలు), డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తాయని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమం, బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదు అవగాహన సదస్సులో ఆయన పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త చురుకుగా పనిచేయాలని సూచించారు. డిజిటల్ సభ్యత్వ నమోదు ప్రక్రియపై పూర్తి అవగాహన పెంపొందించుకుని సభ్యత్వాన్ని విస్తృత స్థాయిలో చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలతో నిరంతరం మమేకమవుతూ పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేయాలని, బూత్ స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్య గౌడ్, సునీత మహేందర్ రెడ్డి, బండ నరేందర్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, క్యామా మల్లేష్, బడుగుల లింగయ్య యాదవ్, కల్లూరి రామచంద్ర రెడ్డి తదితర రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రోత్సాహకాలను వినియోగించుకోవాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి
- ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ప్రత్యేక కార్యాచరణ

**ప్రజానావ, యాదాద్రి భువనగిరి :** జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. రైతులకు ఈ పంట ద్వారా కలిగే ఆర్థిక ప్రయోజనాలపై విస్తృత అవగాహన కల్పించి సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జూమ్ సమీక్ష సమావేశంలో 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉద్యాన శాఖ లక్ష్యాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగు రైతులకు లాభదాయకమైన పంటగా మారిందన్నారు. ఈ పంట ద్వారా ఎకరానికి సంవత్సరానికి రూ.1.20 లక్షల నుంచి రూ.1.50 లక్షల వరకు నికర ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, సబ్సిడీలను సద్వినియోగం చేసుకుని ఆయిల్ పామ్ సాగును చేపట్టాలని పిలుపునిచ్చారు. అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు మార్గదర్శనం చేస్తూ సాగు విస్తరణకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యాన అధికారి కె. హేమలతతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## సింగరేణి కార్మికుల హక్కుల కోసం కవిత పోరాటం

- అలియాస్ పేర్ల సమస్యకు శాశ్వత పరిష్కారం కోరుతూ ఉద్యమం
- కార్మిక కుటుంబాలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం
- టీఆర్ఎస్ చీఫ్ కవిత

**ప్రజానావ, రామగుండం:** అలియాస్ పేర్ల సమస్య కారణంగా సింగరేణి కార్మిక కుటుంబాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ టీఆర్ఎస్ చీఫ్ కవిత కార్మికుల పక్షాన పోరాటాన్ని ప్రారంభించారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్య వల్ల పేర్లలో స్వల్ప తేడాల కారణంగా కార్మిక కుటుంబాలు తమ హక్కులు కోల్పోతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు పరిష్కారం కోసం టీఆర్ఎస్ బాయిబాట కార్యక్రమం ద్వారా ఉద్యమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని, పేర్ల సమస్యతో ఎవరూ తమ హక్కులకు దూరం కాకూడదని పేర్కొన్నారు. సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు కార్మిక కుటుంబాలకు అండగా నిలుస్తూ వారి తరఫున తమ గళాన్ని వినిపిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

## సింగరేణి పర్సనల్ విభాగ పనితీరుపై సమీక్ష

- పెండింగ్ అంశాల పరిష్కారానికి వేగం పెంచాలి: కవిత నాయుడు
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియా అధికారులతో సమీక్ష
- ఉద్యోగుల సమస్యలను నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని ఆదేశం

Singareni news



**ప్రజానావ, రామగుండం:** సింగరేణి సంస్థ పర్సనల్ విభాగానికి సంబంధించిన వివిధ అంశాలపై గురువారం ఆర్జీ–1 ఏరియా జీఎం కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయం నుంచి జీఎం (పర్సనల్, ఐఆర్) శ్రీమతి కవిత నాయుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల పర్సనల్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంస్థలోని అన్ని ఏరియాల పర్సనల్ విభాగాల పనితీరు, ఉద్యోగుల గైర్హాజరు, క్రమశిక్షణ చర్యలు, పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు, విజిలెన్స్ కేసులు, కార్మిక సమస్యలు, ఇతర పరిపాలనా అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న ఫైళ్లు, ఉద్యోగుల సమస్యలు మరియు ఇతర అంశాలను ఎటువంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కవిత నాయుడు సూచించారు. ఉద్యోగులకు మెరుగైన సేవలు అందించడంలో పర్సనల్ విభాగం మరింత చురుకుగా వ్యవహరించాలని, సమస్యల పరిష్కారంలో సమన్వయంతో పనిచేయాలని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ నాగుల వేణు, సీనియర్ పీఓలు శ్రావణ్ కుమార్, ఫిరోజ్ ఖాన్, హనుమంతరావు, అన్ని గనుల సంక్షేమ అధికారులు, పర్సనల్ విభాగ అధికారులు, వివిధ శాఖల అధిపతులు పాల్గొన్నారు.

## సింగరేణి యాజమాన్యంపై అధికారుల ఆగ్రహం

- ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్
- అవసరమైతే సమ్మెకు వెనుకాడబోమన్న అధికారుల సంఘం

**ప్రజానావ, రామగుండం :** సింగరేణి యాజమాన్యం తీరుపై అధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం గోదావరిఖనిలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. రామగుండం–1, 2, 3, భూపాలపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్ డివిజన్‌లకు చెందిన సుమారు వెయ్యి మంది అధికారులు ఈ నిరసనలో పాల్గొన్నారు. స్థానిక ఆర్‌సీఓఏ క్లబ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన చౌరస్తా మీదుగా జీఎం కార్యాలయం వరకు కొనసాగింది. కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీఎంఓఏఐ) సింగరేణి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతిగౌడ్, ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహులు, ఉపాధ్యక్షుడు పొనగోటి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధికారుల వేతనాల్లో భాగమైన పీఆర్‌పీని కోల్ ఇండియాలో అమలు చేస్తున్నప్పటికీ, సింగరేణిలో రెండేళ్లుగా అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే 2006 జనవరి నుంచి కోల్ ఇండియాలో అమలులో ఉన్న పే అప్‌గ్రేడేషన్‌ను కూడా సింగరేణిలో అమలు చేయలేదని తెలిపారు. కోల్ ఇండియాలో అమలులో ఉన్న అనేక భత్యాలు సింగరేణి అధికారులకు అందడం లేదని పేర్కొన్నారు. ఈ పరిస్థితులు సంస్థ అభివృద్ధి, ఉత్పాదకత, కార్యనిర్వహణపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. సమస్యల పరిష్కారానికి అవసరమైతే సమ్మెకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. సింగరేణిని తమ సొంత సంస్థగా భావిస్తూ పనిచేస్తున్న అధికారులు తప్పనిసరి పరిస్థితుల్లోనే ఆందోళన బాట పట్టాల్సి వచ్చిందని పేర్కొంటూ, ఇప్పటికైనా యాజమాన్యం సానుకూలంగా స్పందించాలని కోరారు.




## భీమేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ.1.70 కోట్లు

- భారీగా సమకూరిన బంగారం, వెండి

**ప్రజానావ, వేములవాడ :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో గత 28 రోజుల కాలంలో భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం వివరాలను ఆలయ అధికారులు వెల్లడించారు. ఈ కాలంలో భక్తులు హుండీల ద్వారా మొత్తం రూ.1,70,65,200 నగదు సమర్పించినట్లు తెలిపారు. అలాగే మిశ్రమ బంగారం 80 గ్రాముల 500 మిల్లీగ్రాములు, మిశ్రమ వెండి 7 కిలోల 400 గ్రాములు కానుకల రూపంలో లభించినట్లు పేర్కొన్నారు. హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి, కరీంనగర్ ఏసీ కార్యాలయ పరిశీలకులు రాజమౌళి, డీఈవో భాస్కర శర్మ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది, అలాగే శ్రీ రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు. భక్తుల నుంచి ఆలయానికి విశేష ఆదరణ లభిస్తోందని ఆలయ అధికారులు తెలిపారు.

# నిఘా నీడలో.. కోరుట్లపేట

- డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి అందరి సహకారం అవసరం
- రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలి
- జిల్లా ఎస్పీ మహేష్ బీ. గితే




**ప్రజానావ, సిరిసిల్ల :** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి అందరి సహకారం అవసరమని, రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పిలుపునిచ్చారు. గురువారం ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట గ్రామంలో నేను సైతం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన 11 సీసీ కెమెరాల ప్రారంభోత్సవనికి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ప్రజలకు సీసీ కెమెరాల ప్రాముఖ్యత, డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... నేను సైతం కార్యక్రమంలో భాగంగా ప్రజల సహకారంతో జిల్లాలో కొత్త సీసీ కెమెరాల ఏర్పాటు కొనసాగుతోందని తెలిపారు. ప్రజలు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. నేరాల నియంత్రణ, నిందితుల గుర్తింపు, శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఆధునిక సాంకేతికతతో నేరాలను అరికట్టి నిందితులపై త్వరితగతిన చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

### సురక్షిత ప్రయాణం చేయాలి..

ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటి స్తూ సురక్షితంగా ప్రయాణించాలని ప్రజలకు సూచించారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగం గా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వ హించామన్నారు. కోరుట్లపేట గ్రామంలో ఒక రోడ్డు ప్రమాదం జరగకపోవడం కోరుట్లపేట గ్రామ ప్రజల అవ గాహనకు నిదర్శనంగా నిలిచిందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ద్విచక్ర వాహన దారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, పరిమితికి మించిన వేగంతో వాహనాలు నడపవ ద్దని, రాంగ్ రూట్‌లో ప్రయాణించవద్దన్నారు. ఈ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్య క్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, సిఐ వెంకటేష్, ఎస్ఐ రాహుల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ జ్యోతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యం..

జిల్లాలో డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు చేపడుతూ, యువతను మత్తు పదార్థాల దుష్ప్రభావాల నుంచి రక్షించి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. డ్రగ్స్ రహిత జిల్లాగా రాజన్న సిరిసిల్లను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ లేదా గంజాయి విక్రయాలు, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

# కేంద్ర నిధులతోనే తెలంగాణ అభివృద్ధి

- 12 ఏండ్ల మోదీ పాలన ఆదర్శ, మచ్చలేని పాలన
- మోడీ సాధించిన ప్రగతిని కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- సిరిసిల్లలో మీడియా సమావేశంలో బీజేపీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య



**ప్రజానావ, సిరిసిల్ల :** ప్రధాని మోదీ 12 ఏళ్ల పాలన ఆదర్శ పాలన, మచ్చ లేని పాలన అని భారతీయ జనతా పార్టీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య వెల్లడించారు. మోదీ 12 ఏళ్ల పాలన విజయోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా బీజేపీ అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో గురువారం సిరిసిల్ల వాసవి కల్యాణ మండపంలో మీడియా సమావేశం నిర్వహించారు. జిల్లా ఇంచార్జ్ హోదాలో ప్రధాని మోదీ 12 ఏళ్ల పాలన విజయాలను ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా మల్క కొమురయ్య మాట్లాడుతూ మోదీ ప్రధాని అయిన తర్వాత అన్ని రంగాలను అభివృద్ధి చేశారని, 2014 లో మోదీ ప్రధానిగా ఎన్నికైన రోజు భారతదేశం ఆర్థికంగా వరల్డ్ లో 18వ స్థానంలో ఉందని, మోదీ విజన్ తో ఇప్పుడు 3వ స్థానానికి తీసుకొచ్చారని వివరించారు. 2047 కల్లా వికసిత్ ప్రపంచంలోనే మన దేశాన్ని ఆర్థికంగా మొదటి స్థానంలోకి తీసుకు రావాలని మోదీ సంకల్పించారని, వికసిత్ భారత్ సంకల్పంతో ప్రధాని మోదీ ముందుకు వెళ్తున్నారన్నారు. ఇందుకోసం ముందస్తు ప్రణాళికగా మోదీ ముందుకు వెళ్తున్నారని తెలిపారు. ఈ విజయాలను మోదీ సాధించిన ప్రగతిని కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

### కేంద్రం నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి

తెలంగాణలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులతోనే అని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ప్రతి సెక్టర్ లోనూ కేంద్రం నిధులు ఉన్నాయన్నారు. తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలంటే ఇక్కడ కూడా డబల్ ఇంజిన్ సర్కారు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. చెన్నమనేని వికాస్‌రావు, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సునీల్ రావు, జిల్లా ఇన్చార్జి గంగాడి మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, సిరికొండ శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రం మహేష్, గరిపెల్లి ప్రభాకర్, రాష్ట్ర దళిత మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు బర్కం లక్ష్మి నవీన్ యాదవ్, జిల్లా కోశాధికారి ఆసాని రామలింగారెడ్డి, జిల్లా ఆఫీస్ ఇన్చార్జి బాగయ్య, జిల్లా కార్యదర్శి దుర్గా రెడ్డి, సెన్సార్ బోర్డు మెంబర్ వైశాలి, పట్టణ బీజేపీ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

పాల్గొన్న ఎంఈఓ దూస రఘుపతి

**ప్రజానావ, సిరిసిల్ల :** ప్రభుత్వ పాఠశాలలోని, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు యూనిఫార్మ్స్, మధ్యాహ్న భోజనం, ఆంగ్ల మాధ్యమం, ప్రీ ప్రైమరీ తరగతులు మొదలైన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి దూస రఘుపతి తల్లిదండ్రులను కోరారు. ప్రొఫెసర్ జయశంకర బడిబాటలో గురువారం సిరిసిల్లలోని నెహ్రూనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసాల హరిప్రసాద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ మరియు ఒకటవ తరగతిలో నూతనంగా అడ్మిషన్ పొందిన 30 మంది విద్యార్థులకు, అతిథుల చేతుల మీదుగా అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ పాసికంటి సతీష్ కుమార్, మండల విద్యాధికారి దూస రఘుపతి, హెచ్ఎం లు లకావత్ మోతిలాల్, నాగుల భాగ్యరేఖ, స్థానిక కౌన్సిలర్ దూడం రజని శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థులందరికీ ప్రభుత్వ పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డెవలప్మెంట్ కమిటీ చైర్ పర్సన్ అరుకాల లావణ్య, వైస్ చైర్ పర్సన్ బొజ్జ సత్యనారాయణ, ఉపాధ్యాయులు నందిని, లావణ్య, కరుణ, బూట్ల మోహన్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కేయూ వీసీ తీరుపై మాదిగ విద్యార్థి వేదిక ఆగ్రహం

- కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారంటూ వీసీ దిష్టిబొమ్మ దహనం

**ప్రజానావ, కాకతీయ యూనివర్సిటీ :** కాకతీయ యూనివర్సిటీలో దళిత ప్రొఫెసర్లు, విద్యార్థులపై జరుగుతున్న దాడుల అంశంలో వీసీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మాదిగ విద్యార్థి వేదిక నాయకులు ఆరోపించారు. కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శిస్తూ గురువారం యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు వీసీ ప్రతాప్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత మూడు నెలలుగా దళిత ఉద్యోగులు, విద్యార్థులపై దాడులు జరుగుతున్నప్పటికీ యూనివర్సిటీ యాజమాన్యం స్పందించడం లేదన్నారు. దళిత విద్యార్థులు స్వయంగా వీసీని కలిసి వినతిపత్రం అందించినప్పటికీ ఇప్పటివరకు స్పందన లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో మంద భాస్కర్ మాదిగ, అలువాల కార్తీక్, బొచ్చు తిరుపతి మాదిగ, కలకోట్ల సుమన్, బొట్ల మనోహర్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్‌స్టాగ్రామ్‌లో మైనర్ బాలిక పరిచయం

- ప్రేమిస్తున్నా, పెళ్లి చేసుకొంటానని నమ్మించి కిడ్నాప్ ఆపై అత్యాచారం
- నిందితుడి అరెస్ట్, రిమాండ్

**ప్రజానావ, సిరిసిల్ల :** ఇన్ స్టాగ్రామ్‌లో మైనర్ బాలికతో పరిచయం పెంచుకొని ప్రేమిస్తు న్నానని పెళ్లి చేసుకుంటానని నమ్మించి చివరికి కిడ్నాప్ చేసి అత్యాచారం చేసిన ఉదంతం వెలుగు చూసింది. ఈ సంఘటనలో పోలీసులు నిందితు డిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నింది తుడు గుజరాత్ రాష్ట్రంలోని ఖేడా జిల్లా వడ్తాల్ గ్రామానికి చెందిన మేలక్ గులాం దస్తగిర్ గులాం ఖాదర్ (25) అని పట్టణ సీఐ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గుజరాత్ కి చెందిన నిందితుడు ఇన్‌స్టా గ్రామ్‌లో పరిచయం అయిన మైనర్ బాలిక తో తరచూ మెసేజ్ లు పెట్టగా ఆ అమ్మాయి రిప్లై ఇవ్వడంతో ఎలాగైనా ఆమెను నమ్మించి తన ప్రాం తానికి రప్పించుకొని శారీరకంగా వాడుకోవాలని అనుకొని గత కొద్ది రోజులు ఆమెతో చాటింగ్ చేసి తరువాత ఆమెను నమ్మించి ఆమె ఫోన్ నెంబర్ తెలుసుకొని ఆ ఫోన్ నెంబర్ కు తరచూ ఆమెకు ఫోన్లు చేస్తూ ఆమెతో మాట్లా డుతూ తనపైన ఆమేకు నమ్మకం కల్గిన తరువాత ప్రేమిస్తున్నాను, పెళ్లి చేసుకుంటాను అని చెప్పి ఆమెను ఎలాగైనా శారీరకంగా వాడుకోవాలని అనుకొని నమ్మించాడు. ఈనెల 14న ఉదయం సమయంలో ఆమె సికింద్రాబాద్‌కి రమ్మని అక్కడి నుండి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు వెళ్లి రైలు లో ఎక్కించుకొని నడియాడ్ అనే వూరికి తిసుకవెళ్లి అక్కడ దగ్గర్లో ఒక రూమ్ కిరా యికి తీసుకొని ఈనెల 15న రాత్రి సమయంలో ఆ రూములో ఆమె మైనర్ అని తెలిసి బలవం తంగా అత్యా చారం చేశాడు. తరువాత ఆమె ఇంటికి వెళ్లి పోతా ను అంటూ బాగా ఏడవడంతో ఆమెను తీసుకొని తేదీ 17.06.2026 రోజున ఉదయం సుమారు 10 గంటల సమయంలో సిరిసిల్ల బస్టాండ్ వద్ద వదిలి వెళ్లిపొగా మైనర్ బాలిక తల్లి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండుకి తరలించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా నిండితుడి నుండి ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారి వెంటపడుతూ ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకొంటానని వేదిస్తే వారిపై అత్యంత కఠినంగా చర్యలు తీసుకుంటా మని సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ హెచ్చరించారు.

# బాలికపై తండ్రి వేధింపులు

- నాలుగు ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా
- నిందుతులకు శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ

**ప్రజానావ, సిరిసిల్ల :** జిల్లాలోని ఓ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో నిందుతుడైన తండ్రికి నాలుగు సంవత్సరాల జైలు శిక్ష, రూ. 2000 ల జరిమానా విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు ప్రధాన న్యాయమూర్తి రాధికా జైస్వాల్ గురువారం తీర్పు వెల్లడించారు. ఈ కేసు వివరాలను జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. జిల్లా పరిధిలోని ఓ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మైనర్ బాలికపై తండ్రి లైంగిక వేదింపులకు గురి చేయగా బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అప్పటి దర్యాప్తు అధికారి దర్యాప్తు అనంతరం నిందితుడిని రిమాండ్‌కి తరలించి, కోర్టులో చార్జిషీట్ ఫైల్ చేశారు. కోర్టు విచారణలో భాగంగా అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో కోర్టు మానిటరింగ్ ఎస్ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, కోర్ట్ మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్, పొక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల కోర్టులో ఎనిమిది మంది సాక్షులను ప్రవేశపెట్టారు. ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజనీకాంత్ వాదించగా సాక్షులను పరిశీలించిన న్యాయమూర్తి నేరము రుజువు కావడంతో నిందితుడికి నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష , రెండు వేల రూపాయలు జరిమాన విధించారు. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని, శిక్షల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కేసులో పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులను, పిపిలను, కోర్ట్ కానిస్టేబుళ్లను, కోర్టు మానిటరింగ్ అధికారులను, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ.

## పానీపూరి బాధిత చిన్నారులకు కేటీఆర్ పరామర్శ

పాల్గొన్న సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు



**ప్రజానావ, సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం మండేపల్లి కేసీఆర్ నగర్ లో జరిగిన పానీ పూరి ఫుడ్ పాయిజన్ కేసు బాధితులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ గురువారం పరామర్శించారు. సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కేసీఆర్ నగర్‌కు చెందిన చిన్నారులను ఆస్పత్రిలో పరామర్శించి ధైర్యం చెప్పి చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, స్థానిక శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు వెంట సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు పాల్గొన్నారు.



## నైరుతి రుతుపవనాల దోబూచులాట

- **రైతుల్లో ఆందోళన.. మహారాష్ట్ర వద్దే నిలిచిన రుతుపవనాలు**
- **అరేబియా సముద్రం నుంచి తేమ గాలుల తగ్గుదలే ప్రధాన కారణం**

**న్యూఢిల్లీ:** రైతులకు ఆశలు కలిగించే నైరుతి రుతు పవనాలు ఈసారి ఆశించిన స్థాయిలో పురోగతి చూపకపోవడంతో దేశవ్యాప్తంగా వర్షపాతం లోటు నమోదవుతోంది. జూన్ 4 నుంచి జూన్ 18 వరకు నమోదుకావాల్సిన వర్షపాతంతో పోలిస్తే 41 శాతం తక్కువ వర్షపాతం నమోదైనట్లు భారత వాతావరణ శాఖ గురువారం వెల్లడించింది. వాతా వరణ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, ఈ రెండు వారాల కాలంలో సాధారణం గా 72.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదుకా వాల్సి ఉండగా, కేవలం 42.6 మిల్లీమీటర్ల వర్ష పాతం మాత్రమే నమోదైంది. ప్రాంతాల వారీగా పరిశీలిస్తే మధ్య భారతంలో 67 శాతం, తూర్పు మరియు ఈశాన్య భారతంలో 42 శాతం, దక్షిణ భారతంలో 22 శాతం, వాయవ్య భారతంలో 6 శాతం మేర వర్షపాతం లోటు నమోదైంది. రుతు పవనాలు వేగంగా విస్తరించేందుకు అవసరమైన వాతావ రణ పరిస్థితులు పూర్తిస్థాయిలో లేకపోవ డంతో మహారాష్ట్ర వద్దే అవి నిలిచిపోయినట్లు అధికారు లు తెలిపారు. దీంతో దక్షిణ భారతం లోని ఇతర రాష్ట్రాలకు రుతుపవనాల విస్తరణ ఆలస్యమవు తోందని పేర్కొన్నారు. రుతుపవనాల పురోగతి మందగించడానికి పలు కారణాలు ఉన్నాయని వాతావరణ నిపుణులు తెలిపారు. ముఖ్యంగా అరేబియా సముద్రం నుంచి వచ్చే తేమ గాలులు తగ్గిపోవడం ప్రభావం చూపిం దన్నారు. అలాగే అరేబియా సముద్రం మీదుగా తక్కువ ఎత్తులో వీచే గాలుల వేగం తగ్గడంతో తేమ సరఫరా తగ్గిపోయిందని వివరించారు. దక్షిణార్ధ గోళం నుంచి ఉత్తరార్ధ గోళం వైపు వీచే గాలుల వేగం కూడా మందగించడంతో నైరుతి రుతుప వనాలకు అవసరమైన తేమ తగ్గి, వర్షపాతం కూడా క్షీణించినట్లు వెల్లడించారు.

## కొత్త డార్క్ వెబ్‌గా టెలిగ్రామ్ యాప్

- **నేరగాళ్లకు అడ్డాగా మారిన మెసేజింగ్ ప్లాట్‌ఫామ్**
- **కేంద్ర ప్రభుత్వం సంచలన ఆరోపణలు**
- **ఢిల్లీ హైకోర్టుకు నివేదిక సమర్పణ**




**న్యూఢిల్లీ :** మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ టెలిగ్రామ్‌పై కేంద్రం సంచలన ఆరోపణలు చేసింది. ఈ యాప్‌ను 'కొత్త డార్క్ వెబ్'గా పేర్కొన్న ంద్రం.. ఇది నేరగాళ్లకు అడ్డగా మారిందని ఆరోపించింది. సైబర్ నేరగాళ్లు, అతివాదులు, డ్రగ్ ముఠా సభ్యులు చట్టం నుంచి తప్పించుకునేందుకు ఈ యాప్‌ను ఎక్కువగా వినియోగిస్తున్నారని దుయ్యబట్టింది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టుకు అఫిడవిట్ సమర్పించింది. నీట్ రీఎగ్జామ్ నేపథ్యంలో దేశంలో టెలిగ్రామ్ వినియోగంపై కేంద్రం ఇటీవల తాత్కాలిక నిషేధం విధించిన సంగతి తెలిసిందే. దీన్ని సవాల్ చేస్తూ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసు విచారణలో భాగంగా ంద్రం గురువారం అఫిడవిట్ దాఖలు చేసింది. నీట్ యూజీ పరీక్ష పేపర్ లీజీ వ్యవహారం దేశవ్యాప్తంగా దుమారం లేపిన నేపథ్యంలో.. జూన్ 21న రీటెస్ట్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ పరీక్షకు సంబంధించిన కొన్ని ముఠాలు టెలిగ్రామ్ వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ఇటీవల దీనిపై ంద్రం తాత్కాలిక నిషేధం విధించింది. ప్రశ్నపత్రాల లీజీ, తప్పుడు వార్తల వ్యాప్తిని నివారించేందుకు, మోసపూరిత నెట్‌వర్క్‌లను అరికట్టడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం తెలిపింది. జూన్ 22 వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించింది. ఈ సందర్భంగా క్రిమినల్ నెట్‌వర్క్‌లు, అతివాద ముఠాలు, సైబర్ నేరగాళ్లు ఈ యాప్‌ను దుర్వినియోగం చేస్తున్న తీరును కేంద్రం అందులో వివరించింది. గోప్యతకు సంబంధించి టెలిగ్రామ్‌లో ఉన్న అధునాతన ఫీచర్లు క్రిమినల్ నెట్‌వర్క్‌లను ఎక్కువగా ఆకర్షిస్తున్నాయని పేర్కొంది. ఇందులోని ప్రైవసీ సెట్టింగ్‌లతో యూజర్లు తమ టెలిగ్రామ్ ఐడీలు, ఫోన్ నంబర్లు వంటి గుర్తింపు వివరాలను దాచిపెట్టేందుకు వీలు లభిస్తోంది. దీనివల్ల అసలు వ్యక్తులు ఎవరో గుర్తించడం దర్యాప్తు అధికారులకు కష్టంగా మారుతోంది. ఈ ఫీచర్ల వల్లే నేరగాళ్లు ఈ యాప్‌ను దుర్వినియోగం చేసి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, దోపిడీ, ఉగ్రదాడులు, మోసాలు వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఇది కొత్త డార్క్ వెబ్‌గా మారింది. క్రిమినల్స్ డార్క్ వెబ్ లింక్‌లతో పరస్పరం అనుసంధానం చేసుకుంటున్నారు. దీంతో అధికారులు వారిని ట్రాక్ చేయలేక పోతున్నారని ంద్రం తమ అఫిడవిట్‌లో ఆరోపించింది. ఇక, హింసాత్మక, తీవ్రవాదం, ఉగ్రవాద సంస్థలకు సంబంధించిన కంటెంట్‌ను ప్రచారం చేయడానికి టెలిగ్రామ్ గ్రూపులు, ఛానెళ్లను ఉపయోగిస్తున్నారని ంద్రం ఆందోళన వ్యక్తం చేసింది. దీనివల్ల తప్పుడు సమాచారం వేగంగా వ్యాప్తి చెందుతోందని, ఫలితంగా శాంతిభద్రతలకు భంగం వాటిల్లుతోందని ఆరోపించింది. పిల్లలపై లైంగిక దాడుల వంటి దృశ్యాలను ఈ యాప్ గ్రూప్‌ల్లో విపరీతంగా షేర్ చేస్తున్నట్లు తెలిపింది. సైబర్ నేరగాళ్లు ఈ వేదికపై నకిలీ ఖాతాలను సృష్టించి.. ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నారని మండిపడింది. ఈ మెసేజింగ్ ఎలాట్‌ఫామ్ దుర్వినియోగంపై ఇటీవలి కాలంలో నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌కు ఫిర్యాదులు పెరిగినట్లు పేర్కొంది. హ్యాకర్ గ్రూప్‌లు డా ఈ టెలిగ్రామ్ ఛానళ్లను ఉపయోగించి పెద్ద ఎత్తున డేటా చౌర్యానికి పాల్పడుతున్నట్లు ంద్రం తన అఫిడవిట్‌లో వెల్లడించింది. అంతేగాక, యూజర్ల వ్యక్తిగత డేటా అయిన మొబైల్ నంబర్లు, ఆధార్ వివరాలు, ఇతర సున్నితర సమాచారాన్ని యాక్సెస్ చేసేలా టెలిగ్రామ్ బాట్స్ పనిచేస్తుండటంపై ంద్రం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మాధ్యమంలో పైరసీ సినిమాలు, వెబ్ సిరీస్‌లు, కాపీరైట్ కంటెంట్ డా ప్రసారమవుతున్న విషయాన్ని ంద్రం కోర్టు దృష్టికి తీసుకెళ్లింది.


## తమిళనాట అనూహ్య పరిణామాలు

- **సీఎం విజయ్‌తో వైకో భేటీతో ఊహాగానాలు**
- **డీఎంకేను వీడుతారన్న ప్రచారం**



**చెన్నై :** తమిళనాడు రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.తన స్థానాన్ని పదిలం చేసుకునే దిశగా సిఎం విజయ్ అడుగులు వేస్తున్నారు. ద్రవిడ పార్టీలు కలిసినా తన మనుగడకు ఢోకా లేకుండా చేసుకుం టున్నారు. అందులో అన్నా డీఎంకే ఎమ్మెల్యేలు ఒక్కరొక్కరుగా రాజీనామా చేసి, టీవీకేలో చేరుతున్నారు. వీరంతా మళ్లీ ఉప ఎన్నికల్లో అధికార పార్టీ నుంచి పోటీచేసే అవకాశం ఉంది. దీంతో అన్నా డీఎంకే కూడా పూర్తిగా బలహీనపడే పరిస్థితి కనిపిస్తోంది. మరోవైపు వైకో సీఎంతో భేటీ కావడం మరో కొత్త అంశం తెరపైకి వచ్చింది. డీఎంకు చిరకాల మిత్రపక్షమైన మరుమలార్చి ద్రవిడ మున్నేట్ర కళగం(ఎండీఎం) అధికార తమిళగ వెట్రి కళగం (టీవీ)తో జట్టుకట్టనుందా? అనే చర్చ ఆ రాష్ట్ర రాజకీయాల్లో జోరందుకుంది. ఎండీఎం ప్రధాన కార్యదర్శి వైకో.. సీఎం జోసెఫ్ విజయ్‌తో భేటీ కావడం ఈ ఊహాగానాలకు బలం చేరుస్తోంది. కాగా.. ఇటీవలే వైకో కుమారుడు, ఎండీఎం ఎంపీ దురై వైకో డా విజయ్‌తో సమావేశమైన సంగతి తెలిసిందే. కాగా.. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎం నేతృత్వంలోని టమిలో ఎండీఎం పోటీచేసి రెండు స్థానాలను కైవసం చేసుకుంది. ఆ పార్టీ సాధారణ మండలి సమావేశం ఈ నెలాఖరులో జరగనుంది. పార్టీ భవిష్యత్తు రాజకీయ దిశగా ఆ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకునే అవకాశమున్నట్టు తెలుస్తోంది. అయితే.. టీవీ నేతృత్వంలోని మైనారిటీ ప్రభుత్వంపై జరిగిన విశ్వాస పరీక్షలో ఎండీఎం తటస్థంగా వ్యవహరించింది. డీఎంతో కలిసి పనిచేసిన పలువురు మాజీ మిత్రపక్షాలు ఇప్పటి టీవీ ప్రభుత్వానికి మద్దతిస్తున్నాయి. కాంగ్రెస్, వీసీ, ఐయూఎంఎల్ పార్టీలు అధికార వ్యవస్థలో భాగస్వాములయ్యాయి. మరోవైపు సీపీఐ, సీపీఎం పార్టీలు విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వానికి బయట నుంచే మద్దతు తెలుపుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎండీఎం వైఖరి మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. యితే.. ఈ ఊహాగానాలపై వైకో అప్రమత్తంగా వ్యవహస్తున్నట్టు తెలుస్తోంది. పార్టీ భవిష్యత్తు రాజకీయ నిర్ణయాలను సాధారణ మండలి ఆధ్వర్యంలోనే తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. సీఎం విజయ్‌తో సమావేశం పూర్తిగా ప్రజా సమస్యలపైనే జరిగిందని పేర్కొన్నారు. తూత్తుకుడిలో వేదాంత గ్రూప్‌నకు అనుబంధంగా మరో రాగి పరిశ్రమ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. అలాంటి ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వొద్దని కోరానని వెల్లడించారు.

## సీసీ కెమెరాలతో భార్యపై నిఘా



**ప్రజానావ, ముంబై :** ఇంట్లో సీసీ కెమెరాలతో భార్యపై నిరంతర నిఘా పెట్టి మానసిక, శారీరక వేధింపులకు గురిచేసిన డాక్టర్ భర్త కారణంగానే నవవధువు ఆత్మహత్య చేసుకుందని ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. థాణే జిల్లా అంబర్నాథ్‌కు చెందిన 26 ఏళ్ల విశాఖ తిలేకర్, వివాహం జరిగి న 48 రోజులకే ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకుంది. భర్త డాక్టర్ నితిన్ తిలేకర్ ఇంటి మొత్తం, బెడ్‌రూమ్‌లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఆమె ప్రతి కదలికపై నిఘా ఉంచేవాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. వరకట్న వేధింపులు, దాడులు కూడా ఎదుర్కొన్న విశాఖ ఆత్మహత్యకు పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు డాక్టర్ నితిన్‌ను అరెస్టు చేయగా, అతని తల్లి, సోదరుడి కోసం గాలిస్తున్నారు.

## చత్తీస్‌గఢ్‌లో ఇసుక తవ్వకాల పంచాయితీ

- **స్థానిక నేతను సజీవ దహనం చేసిన దుండగులు**



**రాయపూర్ :** చత్తీస్‌గఢ్‌లో ఇసుక తవ్వకాలకు సంబంధించి ఇరు వర్గాల మధ్య చెలరేగిన వివాదం దారుణ మలుపు తిరిగింది. స్థానిక నేత, జన్‌పద్ పంచాయతీ మాజీ ప్రెసిడెంట్ భరత్ సింగ్ సజీవదహనమయ్యారు. కొరియా జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ సులో పోలీసులు ఇప్పటి నలుగురు నిందితులను అరెస్టు చేశారు. జాతీయ మీడియా కథనాల ప్రకా రం, స్థానికంగా ఇసుక తవ్వకాల కాంట్రాక్ట్‌ను భరత్ సింగ్ దక్కించుకున్నారు. ఈ క్రమంలో మనోజ్ త్రిపాఠీ వర్గంతో భరత్ సింగ్‌కు వివాదం మొదలైంది. ఇసుక తవ్వకాల కోసం వాడే టిప్పర్ ట్రక్‌లు త్రిపాఠీ కుటుంబానికి చెందినవని స్థానికు లు తెలిపారు. దీంతో, ఇసుక తరలింపు, చెల్లింపుల విషయంలో భరత్ సింగ్, త్రిపాఠీ వర్గాల మధ్య వివాదం మొదలైంది. చివరకు ఇది ఆధిపత్య పోరుగా మారినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇసుక తవ్వకాలకు సంబంధించి తలెత్తిన వివాదాన్ని పరిష్కరించేందుకు భరత్ సింగ్ నౌగెయిన్ గ్రామానికి వెళ్లారు. దీంతో, అక్కడ వివాదం చెలరేగగా భరత్ సింగ్ ప్రయాణిస్తున్న ఫార్చ్యూనర్ కారును కొందరు అడ్డగించారు. తప్పించుకునే వీలులేకుండా కారుకు ముందు, వెనుక లారీలను అడ్డుపెట్టారు. ఆ తరువాత కారుపై పెట్రోల్ పోసి నిప్పటించడంతో భరత్ సింగ్ సజీవదహనమయ్యారు. భరత్ సింగ్‌తో పాటు కారులో ఉన్న విరేంద్ర సింగ్, నాగేంద్ర సింగ్ డా కాలిన గాయాలతో కన్నుమూశారు. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన మయాంక్ సింగ్ పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉంది.ఘటనపై సీబీఐతో దర్యాప్తు చేయించాలని మృతుల కుటుంబం డిమాండ్ చేసింది. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ సులో ఇప్పటి నలుగురిని అరెస్టు చేశామని ఏఎస్పీ సురేషా చౌబే తెలిపారు. మరికొందరు పరారీలో ఉన్నారని, వారిని డా త్వరలో పట్టుకుంటామని అన్నారు.

## టీఎంసీకి హైకోర్టులో ఎదురుదెబ్బ


- **మమత బెనర్జీ నియామకంపై సవాల్**
- **మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమన్న హైకోర్టు**



**కోల్‌కతా :** తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా తిరుగుబాటుచేసిన ఎమ్మెల్యే మమత బెనర్జీ నియామకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై కోల్‌కతా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులిచ్చేందుకు నిరాకరించింది. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ కృష్ణారావు నేతృత్వంలోని ధర్మాసనం.. తదుపరి విచారణ జరిపేంత వరకు స్పీకర్ నిర్ణయం అమలులో ఉంటుందని స్పష్టం చేసింది. ఈ పిటిషన్ తదుపరి విచారణకు ముందే అఫిడవిట్ల మార్పిడిని పూర్తి చేయాలని ఇరు పక్షాలను ఆదేశించింది న్యాయస్థానం. ప్రతివాదులు మూడు వారాల్లోగా తమ వ్యతిరేక అఫిడవిట్‌ను దాఖలు చేయాలని, దానిపై మరో పక్షం వారు రెండు వారాల్లోగా స్పందించాలని గడువు విధించింది. ఈ విషయంపై తదుపరి విచారణ జులై 28కి వాయిదా వేసింది. దీంతో ఈ సు ఫలితం వెలువడే వరకు మమత బెనర్జీ గుర్తింపు పొందిన ప్రతిపక్ష నేతగా కొనసాగనున్నారు. కాగా.. టీఎంసీ నుంచి బహిష్కృతమైన మమత బెనర్జీ.. ఆ పార్టీకి వ్యతిరేకంగా తిరుగుబాటు ఎమ్మెల్యేలకు న్యాయకత్వం వహిస్తున్నారు. దీంతో బెంగాల్ రాజకీయ సంక్షోభంలో వివాదం రాజుకుంది. తమకు 58 మంది టీఎంసీ ఎమ్మెల్యేల మద్దతుందని పేర్కొంటూ, ఆమె మేనల్లుడైన అభిషేక్ బెనర్జీకి వ్యతిరేకంగా ఓ చీలిక వర్గాన్ని ఏర్పాటు చేశారు రితబ్రత. అయితే.. తిరుగుబాటు వర్గం వాదనను అంగీకరిస్తూ రితబ్రతను ప్రతిపక్ష నాయకుడిగా ఆ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ రతీంద్ర బోస్ నియమించడంతో ఈ వివాదం మరింత ముదిరింది. స్పీకర్ నిర్ణయం అధికారికంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీని పక్కనపెట్టిందని, శాసనసభ పార్టీల గుర్తింపును నియంత్రించే రాజ్యాంగ నిబంధనల్ని ఉల్లంఘించిందని వాదిస్తూ.. దీదీ వర్గం కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

## ఆధార్ కార్డు ఐడెంటిటీ మాత్రమే!

- **పౌరసత్వం, నివాస ధృవీకరణ తదితరాలకు వాడరాదు**
- **పిటిషన్‌పై సుప్రీం విచారణ**






**న్యూఢిల్లీ :** ఆధార్ కార్డు వినియోగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది ఆధార్ కార్డులను పౌరసత్వం, నివాసం, అడ్రస్ ధృవీకరణకు ప్రూఫ్ గా వాడుతున్నారని, ఇది కేవలం ఐడెంటిటీ వెరిఫిషన్‌కు మాత్రమే పరిమితం చేయాలని దాఖలైన పిటిషన్‌ను విచారణకు చేపట్టిన సుప్రీంకోర్టు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించాలని సుప్రీంకోర్టు కోరింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ వీ.మోహన్‌లతో ధర్మాసనం, న్యాయవాది అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్ పిటిషన్‌ను విచారించింది. ఈ పిటిషన్‌పై కేంద్ర ప్రభుత్వం, అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. ఆధార్‌ను ఐడెంటిటీ ప్రూఫ్‌గా మాత్రమే వాడాలని పౌరసత్వం, నివాసం, అడ్రస్, పుట్టిన తేదీకి సంబంధించిన రుజువుగా వినియోగించకుండా కేంద్ర, రాష్ట్ర, ఎన్నికల సంఘాలకు ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో కోరారు పిటిషనర్ అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్. ఓటరు నమోదుకు బర్త్ డేట్, రెసిడెంట్ ప్రూఫ్‌లకు ఆధార్ కార్డును వినియోగిస్తున్నారని, ఇది ఆధార్ చట్టానికి విరుద్ధమని పిటిషనర్ వాదించారు. ఆధార్ చట్టం, 2016లోని సెక్షన్ 9 'ఆధార్ పౌరసత్వానికి లేదా రెసిడెంట్‌కు ప్రూఫ్ కాదని స్పష్టంగా తెలిపింది ఉడాయ్. అయినప్పటికీ, ఆధార్‌ను స్కూల్ అడ్మిషన్లు, ప్రాపర్టీ కొనుగోలు, బర్త్ ప్రూఫ్ రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ పొందడం కోసం వయస్సు, పౌరసత్వం, నివాస ధృవీకరణ పత్రంగా ఉపయోగించడమే కాకుండా, కొత్త ఓటరు నమోదుకు, పుట్టిన తేదీకి, నివాస ధృవీకరణ పత్రంగా కూడా వాడుతున్నారు. ఈ విధంగా, చొరబాటుదారులు, అక్రమ వలసదారులు ఆధార్‌ను ఉపయోగించి వివిధ డాక్యుమెంట్లను పొందుతున్నారని పిటిషన్‌లో కోర్టుకు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలలో ధృవీకరణ వ్యవస్థను సమ గ్రంగా ప్రక్షాళన చేయాలని, సంస్కరణలను పర్యవేక్షించేందుకు విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తితో పాటు సైబర్ స్కైరిటీ, ఫోరెన్సిక్ నిపుణులతో కూడిన ఉన్నత స్థాయి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని పిటిషన్‌లో కోరారు.

## దొంగ గురువు అరెస్ట్..


**15 ఏళ్లుగా మహిళపై వేధింపులు**

**నిందితులకు ఈ నెల 20 వరకు కస్టడీ**

**ప్రజానావ, ముంబై:** పూణేలో తాను గురువునని చెప్పుకుంటూ ఓ మహిళను 15 ఏళ్లుగా లైంగిక, మానసిక, శారీరకంగా వేధించిన రాధామోహన్ మిశ్రా (59)ను పోలీసులు అరెస్టు చేశారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉబలేనగర్‌లోని ఆశ్రమంపై దాడి చేసిన పోలీసులు మిశ్రాతో పాటు అతని ఏడుగురు అనుచరులను అదుపులోకి తీసుకున్నారు. ఆరోగ్య, కుటుంబ సమస్యలు పరిష్కరిస్తానని నమ్మించి మహిళను లైంగికంగా దోపిడీ చేయడంతో పాటు మూత్రం తాగమని బలవంతం చేయడం, విద్యుత్ షాక్‌లు ఇవ్వడం, భర్తకు విడాకులు ఇప్పించడం వంటి ఆరోపణలు ఉన్నాయి. బాధితురాలు ఆశ్రమం నుంచి తప్పించుకుని పోలీసులను ఆశ్రయించడంతో కేసు వెలుగులోకి వచ్చింది. నిందితుడి వద్ద నుంచి ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు, డిజిటల్ పరికరాలు, రూ.15 లక్షల విలువైన ఆభరణాలు, రూ.6.5 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టు జూన్ 20 వరకు పోలీసు కస్టడీకి పంపింది.

## నీట్ రీటెస్ట్ నిర్వహణకు పక్కా ఏర్పాట్లు

- **వదంతులను నమ్మొద్దని విద్యార్థులకు వినతి**
- **21న రీ టెస్టు కోసం ఏర్పాట్లు పూర్తి: ఎన్‌టీఏ**



**న్యూఢిల్లీ :** నీట్ యూజీ రీటెస్టును పకడ్బందీగా నిర్వహించేందుకు విస్తృతమైన ఏర్పాట్లు చేసినట్లు 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' ఎన్‌టిఏ తెలిపింది. విద్యార్థులు ప్రశాంతంగా ఉండి.. పరీక్ష సన్నద్ధత పై దృష్టి పెట్టాలని సూచించింది. షెడ్యూల్ ప్రకా రం ఈ నెల 21న రీటెస్టు ఉంటుందని.. పరీక్ష వాయిదా పడుతుందన్న వదంతులను, సోషల్ మీడియా వేదికగా జరిగే దుష్ప్రచారాన్ని నమ్మొద్దని 'ఎక్స్' వేదికగా సందేశం విడుదల చేసింది. ఎన్‌టీఏ నుంచి వచ్చే అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని తెలిపింది. మరోవైపు.. పరీక్ష నిర్వహణపై ంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేం ద్ర ప్రధాన్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అభ్యర్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే మే 3నాటి పరీక్షను రద్దు చేశాం. ఈ వ్యవహారం నుంచి పాఠాలు నేర్చుకుని పరీక్షా ప్రక్రియను మరింత బలోపేతం చేశాం. సంబంధిత మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, భద్రతా సంస్థల సమ న్వయంతో పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు చేశాం. పటిష్ఠమైన, బహుళ అంచెల భద్రతా చర్యలు తీసుకుంటున్నాం. ఎవరైనా అక్రమాలకు పాల్ప డితే కఠిన చర్యలు తప్పవు. పరీక్ష సంబంధిత ఒత్తి డిని ఎదుర్కొంటున్న విద్యార్థులు 'మానస్' మాన సిక ఆరోగ్య హెల్ప్‌లైన్ నంబర్‌ను (14416) సంప్రదించి సాయం కోరవచ్చని ఎన్‌టీఏ సూచిం చింది. పరీక్షకు ఇంకా మూడు రోజులే మిగిలి ఉన్నాయి. ఇప్పటి సిద్ధమయ్యారు.. కాబట్టి అత్యు త్తమ ప్రదర్శన ఇవ్వడంపైనే దృష్టి పెట్టండి. ప్రశాం తంగా ఉండండి. బాగా విశ్రాంతి తీసుకోండి. మీ నుంచి ఇదే కోరుకుంటున్నాం అని అభ్యర్థులను ఉద్దేశించి ఎన్‌టీఏ పేర్కొంది. తల్లిదండ్రులు, అధ్యాపకులు కూడా.. విద్యార్థులను ప్రశాంతంగా ఉంచాలని, ధ్రువీకరించని సమాచా రాన్ని వారితో షేర్ చేసుకోవద్దని విజ్ఞప్తి చేసింది. వారు స్థిరమైన మనసుతో, నిశ్చింతగా పరీక్షకు వెళ్లేలా చూడాలని సూచించింది. పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో మే 3నాటి నీట్–యూజీ పరీక్ష రద్దయిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది.

## గుర్రపు బగ్గీ బోల్తా

**అమెరికాలో భారత యువకుడి మృతి**


**న్యూయార్క్:** అమెరికా పర్యటనకు వెళ్లిన ఓ భారతీయ కుటుంబంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. న్యూయార్క్ నగరంలోని సెంట్రల్ పార్క్‌లో గుర్రపు బగ్గీపై షికారాకు వెళ్లిన సమయంలో జరిగిన ప్రమాదంలో భారత యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. భారత్‌కు చెందిన దీపక్ మహాజన్ తన కుటుంబ సభ్యులతో కలిసి తొలిసారిగా న్యూయార్క్ పర్యటనకు వెళ్లారు. సెంట్ర ల్ పార్క్‌లో గుర్రపు బగ్గీలో విహారయాత్ర చేపట్టా రు. పర్యాటకుల ఫొటోలు తీసేందుకు బగ్గీ నడిపే వ్యక్తి కిందకు దిగినట్లు సమాచారం. ఈ సమ యంలో గుర్రం ఒక్కసారిగా బెదిరిపోవడంతో అదుపు తప్పి పరుగులు తీసింది. ఈ ఘటనలో బగ్గీలో ఉన్న దీపక్ మహాజన్ కుమారుడు రోమాంచ్ మహాజన్ (18) కిందపడగా, అతడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన మరో ఇద్దరు ప్రయాణికులు వెంటనే బండి నుంచి బయటకు దూకారు. అనంతరం మరో వాహనం చక్రాలకు తగిలిన బగ్గీ బోల్తా పడింది. రోమాంచ్‌ను వెంటనే ఆస్పత్రికి తరలించినప్పటి కీ, అప్పటికే అతడు మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మరోవైపు మిగిలిన ప్రయాణికు లకు గాయాలవడంతో వారికి వైద్యం అందిస్తున్నారు.




## హర్మ్యూజ్ తెరుచుకున్నా ఇంధన ధరలు తగ్గవు

- **ఇప్పట్లో తగ్గించే ఉద్దేశ్యం లేదన్న కేంద్రం**

**న్యూఢిల్లీ :** అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన ఒప్పందంతో పశ్చిమాసియా సంక్షోభానికి తెరపడింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు దిగిరానున్నాయి. అయితే, ముడి చమురు ధరలు తగ్గినా.. భారత్‌లో వెంటనే ఇంధన ధరలను మాత్రం తగ్గించలేమని కేంద్రం తాజాగా స్పష్టం చేసింది. పెట్రోలియం, సహజ వాయువు, పర్యాటక శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపీ ఇటీవల ఇంధన ధరలు పెంచడంపై గురువారం మాట్లాడారు. లీటరుకు దాదాపు రూ.3.94 మాత్రమే పెంచామన్నారు. అయితే, అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినంత మాత్రాన.. ఆ పెంపును వెంటనే తగ్గించలేమన్నారు. హర్మ్యూజ్ జలసంధి తెరుచుకున్నప్పటికీ.. ప్రస్తుతం అక్కడ నౌకల రాకపోకల రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. దీంతో తక్కువ ధరకు లభించే ముడి చమురు భారత్‌కు వచ్చేందుకు ఇంకా సమయం పడుతుందని తెలిపారు. ఇలా పలు అంశాల వల్ల ఇంధన ధరలను వెంటనే తగ్గించలేమని స్పష్టం చేశారు. ఇక, పశ్చిమాసియా యుద్ధం మొదలైనప్పటి నుంచి దేశంలోని చమురు కంపెనీలు తీవ్రంగా ప్రభావితమయ్యాయన్నారు. ఆ సమయంలో ఇంధన ధరలపై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించేందుకు ఏ రాష్ట్రం ముందుకు రాలేదన్నారు. దీంతో ఆ భారమంతా కేంద్రంపై పడిందన్నారు. దీని కారణంగా ంద్రం రూ.12వేల కోట్ల మేర ఆదాయం కోల్పోయిందన్నారు.



# పోర్చుగల్‌కు షాక్!

## దిగ్గజ జట్టును నిలువరించిన 1-1తో నిలువరించిన డీఆర్ కాంగో

- నిరాశ పరిచిన స్టార్ రొనాల్డో
- మైదానంలో ఇబ్బందికరంగా కనిపించిన స్టార్ ప్లేయర్

**టెక్సాస్:** ఫిఫా ప్రపంచకప్-2026లో మరో సంచలనం నమోదైంది. గ్రూప్-కెలో భాగంగా హూస్టన్‌లో జరిగిన ఉత్కంఠభరిత పోరులో టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగిన పోర్చుగల్ జట్టును పసికూన డీఆర్ కాంగో 1-1 గోల్స్‌తో డ్రాగా నిలువరించి అందరినీ ఆశ్చర్యపరిచింది. టోర్నీలో భారీ అంచనాలతో అడుగుపెట్టిన పోర్చుగల్‌కు తొలి మ్యాచ్‌లోనే ఎదురుదెబ్బ తగలగా, దిగ్గజ ఆటగాడు క్రిస్టియానో రొనాల్డో నిరాశపరిచాడు. కోచ్ రాబర్టో మార్టినెజ్ ఆధ్వర్యంలో మ్యాచ్‌ను దూకుడుగా ప్రారంభించిన పోర్చుగల్‌కు యువ మిడ్‌ఫీల్డర్ జోవావో నెవెస్ ఆరంభంలోనే గోల్ చేసి ఆధిక్యాన్ని అందించాడు. దీంతో మ్యాచ్ ఏకపక్షంగా మారుతుందని అభిమానులు భావించారు. అయితే, ప్రథమార్ధం ముగియడానికి కొద్ది సేపటి ముందు డీఆర్ కాంగో స్టార్ ఆటగాడు యోన్ విస్సా అద్భుతమైన ఫీల్డ్ గోల్‌తో స్కోరును సమం చేశాడు. అనంతరం పోర్చుగల్ పలుమార్లు దాడులు చేసినప్పటికీ ప్రత్యర్థి డిఫెన్స్‌ను ఛేదించడంలో విఫలమైంది.

### పది ఇన్నింగ్స్‌ల్లో ఒక్క గోల్ లేదు

41ఏళ్ల వయసులో ప్రపంచకప్ బరిలోకి దిగిన క్రిస్టియానో రొనాల్డో ఈ మ్యాచ్‌లో తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయాడు. పూర్తి మ్యాచ్‌లో కేవలం 25 సార్లు మాత్రమే బంతిని టచ్ చేసిన రొనాల్డో, ప్రత్యర్థి రక్షణను ఛేదించడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. ఈ మ్యాచ్‌తో కలిపి అంతర్జాతీయ ప్రధాన టోర్నమెంట్లలో వరుసగా 10 ఇన్నింగ్స్‌లుగా అతడు గోల్ నమోదు చేయలేకపోయాడు. ఆరు వేర్వేరు ప్రపంచకప్ టోర్నీల్లో గోల్స్ సాధించిన తొలి ఆటగాడిగా నిలవాలన్న అతడి ఆశయం మరి కొంతకాలం వాయిదా పడింది. ఇదిలాఉంటే మ్యాచ్ అనంతరం స్టేడియం వీడుతున్న సమయంలో డీఆర్ కాంగో అభిమానులు 'మెస్సీ.. మెస్సీ..' అంటూ నినాదాలు చేసినప్పటికీ, రొనాల్డో ఎటువంటి అసహనం వ్యక్తం చేయకుండా ప్రశాంతంగా టన్నెల్ వైపు వెళ్లాడు. ఇదే సమయంలో భద్రతా వలయాన్ని దాటుకుని మైదానంలోకి వచ్చిన ఓ యువ అభిమానిని ఆప్యాయంగా హత్తుకుని, అతడితో సెల్ఫీకి అంగీకరించడం ద్వారా అక్కడున్న వారందరి ప్రశంసలు అందుకున్నాడు.

### మెస్సీతో పోలికలపై చర్చ

విచిత్రంగా రొనాల్డో పేలవ ప్రదర్శనకు ఒక్కరోజు ముందు అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీ అల్జీరియాపై హ్యాట్రిక్ గోల్స్ చేసి తన ఫామ్‌ను చాటుకున్నాడు. 2022 ఖతార్ ప్రపంచకప్‌లో మెస్సీ జట్టుకు టైటిల్ అందించగా, రొనాల్డో పరిమిత అవకాశాలకే పరిమితమయ్యాడు. తాజా ప్రపంచకప్‌లోనూ ఈ ఇద్దరు దిగ్గజాల భిన్నమైన ప్రదర్శనలు అభిమానుల మధ్య మరోసారి ఆసక్తికర చర్చకు దారితీశాయి. ఇదిలా ఉంటే, పోర్చుగల్ తన తదుపరి మ్యాచ్‌లో ఉజ్బెకిస్తాన్‌తో తలపడనుంది. ఆ మ్యాచ్‌లోనైనా జట్టు విజయపథంలోకి రావడంతో పాటు రొనాల్డో తిరిగి తన లయను అందుకుంటాడని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



### హెన్రీ ఘాటు విమర్శలు..

డీఆర్ కాంగోతో పోర్చుగల్ మ్యాచ్‌ను డ్రా చేసుకోవడం ఫుట్‌బాల్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ మ్యాచ్ అనంతరం పోర్చుగల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డోపై మరోసారి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫ్రాన్స్ మాజీ దిగ్గజ ఆటగాడు థియరీ హెన్రీ రొనాల్డో ఆటతీరుపై ఘాటుగా స్పందించాడు. మ్యాచ్ సెకండాఫ్‌లో జరిగిన ఓ కీలక సందర్భాన్ని ప్రస్తావించిన హెన్రీ.. రొనాల్డో కొంత పక్కకు జరిగి ఉంటే డిఫెండర్లు అతని వెంట వెళ్లేవారని, అప్పుడు బ్రూనో ఫెర్నాండెజ్‌కు గోల్ చేసే అవకాశం దక్కేదని పేర్కొన్నాడు. అయితే, రొనాల్డో తానే గోల్ చేయాలనే ఉద్దేశంతో సహచర ఆటగాడి దారికి అడ్డుగా వెళ్లాడని విమర్శించాడు. జట్టు స్కోర్ చేయడం ముఖ్యం.. ఒక్క నువ్వు మాత్రమే కాదు అంటూ వ్యాఖ్యానించాడు.



## బెల్లింగ్‌హామ్ మెరుపులు..

# కేన్ డబుల్

- క్రొయేషియాపై ఇంగ్లండ్ ఘన విజయం..
- 4-2 తేడాతో ప్రపంచకప్‌ను ఘనంగా ఆరంభించిన ఇంగ్లీష్ జట్టు

**డల్లాస్:** ఫిఫా ప్రపంచకప్-2026 టోర్నీలో ఇంగ్లండ్ జట్టు శుభారంభం చేసింది. గ్రూప్-ఎల్‌లో భాగంగా డల్లాస్ స్టేడియంలో జరిగిన ఉత్కంఠభరిత పోరులో క్రొయేషియాపై 4-2 గోల్స్ తేడాతో విజయం సాధించింది. తొలి అర్ధభాగంలో ఇరు జట్లు సమానంగా పోరాడినా, ద్వితీయార్ధంలో ఇంగ్లండ్ ఆటగాళ్లు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి కీలక విజయాన్ని అందుకున్నారు. మ్యాచ్ ప్రారంభమైన తొమ్మిదో నిమిషంలోనే ఇంగ్లండ్‌కు పెనాల్టీ లభించింది. కెప్టెన్ హ్యారీ కేన్ రెండో ప్రయత్నంలో బంతిని గోల్‌పోస్ట్‌లోకి పంపించి జట్టుకు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. అయితే, 36వ నిమిషంలో క్రొయేషియా ఆటగాడు మార్టిన్ బటురినా అద్భుత గోల్‌తో స్కోరును సమం చేశాడు. దీనికి ప్రతిగా 42వ నిమిషంలో డెక్లాన్ రైస్ అందించిన కార్నర్‌ను హ్యారీ కేన్ హెడర్ ద్వారా గోల్‌గా మలిచి ఇంగ్లండ్‌ను మరోసారి ముందంజలో నిలిపాడు. అయితే, ప్రథమార్ధం ఇంజ్యూరీ టైమ్‌లో పెటార్ ముసా గోల్ చేయడంతో తొలి అర్ధభాగం 2-2తో ముగిసింది. ద్వితీయార్ధం ప్రారంభమైన కేవలం 85 సెకన్లకే జూడ్ బెల్లింగ్‌హామ్ అద్భుతమైన ఫీల్డ్ గోల్‌తో ఇంగ్లండ్‌కు 3-2 ఆధిక్యాన్ని అందించాడు. అనంతరం క్రొయేషియా గోల్‌కీపర్ డొమినిక్ లివకోవిచ్ పలుమార్లు ఇంగ్లండ్ దాడులను అడ్డుకున్నప్పటికీ, మ్యాచ్ ముగియడానికి ఐదు నిమిషాల ముందు సబ్‌స్టిట్యూట్ ఆటగాడు మార్కస్ రాష్‌ఫోర్డ్ నాలుగో గోల్ నమోదు చేసి ఇంగ్లండ్ విజయాన్ని ఖాయం చేశాడు.

# వచ్చే సీజన్ ముందుగానే..

- మార్చి 10 నుంచి మే 15 వరకు ఐపీఎల్ నిర్వహించేలా బీసీసీఐ పరిశీలన
- మ్యాచుల సంఖ్య పెంపుపై ఎలాంటి ప్రతిపాదన లేదన్న కార్యదర్శి



**ముంబై:** వచ్చే ఐపీఎల్ సీజన్‌ను మరింత ముందుగానే నిర్వహించే అవకాశాలను భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పరిశీలిస్తోంది. ఎండల తీవ్రత, టోర్నీ చివరి దశలో వర్షాల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఐపీఎల్-2027ను మార్చి 10 నుంచి మే 15 మధ్య నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు. తాజా ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది ఐపీఎల్ మార్చి 28న ప్రారంభమై మే 31న ముగిసిందని గుర్తు చేశారు. టోర్నీ చివరి దశకు చేరుకునే సమయానికి పలు ప్రాంతాల్లో వర్షాల ప్రభావం ఉండే అవకాశముందని, అదే సమయంలో కొన్ని నగరాల్లో ఎండల తీవ్రత కూడా ఆటగాళ్లు, ప్రేక్షకులకు ఇబ్బందికరంగా మారుతోందని చెప్పారు. 'మే 15 తర్వాత టోర్నీ కీలక దశకు చేరుకుంటుంది. ఈ సమయంలో వర్షాలు మ్యాచ్‌ల నిర్వహణపై ప్రభావం చూపే అవకాశం ఉంది. మరోవైపు ఎండల తీవ్రత కూడా ఆందోళన కలిగించే అంశమే. ఆటగాళ్లతో పాటు ప్రేక్షకులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్‌తో కలిసి బీసీసీఐ చర్చలు జరుపుతోంది. టోర్నీని మరింత ముందుగానే ప్రారంభిస్తే ఎలా ఉంటుందనే అంశాన్ని పరిశీలిస్తున్నాం' అని సైకియా తెలిపారు. వచ్చే సీజన్ కోసం మార్చి 10 నుంచి మే 15 వరకు విండోను కేటాయించే అంశంపై చర్చలు జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. ప్లేఆఫ్స్, ఫైనల్ మ్యాచ్‌లకు వాతావరణ సంబంధిత ఆటంకాలు లేకుండా చూడటమే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఎండల తీవ్రతపై అభిమానుల నుంచి అనేక ఫిర్యాదులు వచ్చాయని, ఆటగాళ్లు కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. అందరికీ అనుకూల వాతావరణంలో టోర్నీ నిర్వహించడం బీసీసీఐ బాధ్యత అని స్పష్టం చేశారు.

### మ్యాచుల సంఖ్య పెంపుపై స్పష్టత

ఐపీఎల్‌లో మ్యాచుల సంఖ్యను పెంచే అంశంపై ప్రస్తుతం ఎలాంటి నిర్ణయం లేదని సైకియా స్పష్టం చేశారు. 'మ్యాచుల సంఖ్య పెంపు అనేది సులభమైన విషయం కాదు. ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి ఆటగాళ్లు ఐపీఎల్‌లో పాల్గొంటారు. వారి లభ్యత, అంతర్జాతీయ షెడ్యూల్, ద్వైపాక్షిక సిరీస్‌లు వంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం 74 మ్యాచ్‌ల నుంచి 94 మ్యాచ్‌లకు పెంచే అంశంపై ఎలాంటి చర్చ జరగలేదు' అని తెలిపారు. భవిష్యత్తులో పరిస్థితులను బట్టి మార్పులు రావచ్చని పేర్కొన్నప్పటికీ, ప్రస్తుతానికి మ్యాచుల సంఖ్య పెంపు జరిగే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని బీసీసీఐ కార్యదర్శి స్పష్టం చేశారు.

# సచిన్ దేవుడు..

## మాస్టర్‌తో పోలికలొద్దు

# వైభవ్ దేవుడి కుమారుడు

- యువ సంచలనం సూర్యవంశీపై శ్రీకాంత్ ప్రశంసల జల్లు
- ఒత్తిడి కాకుండా ప్రోత్సాహం ఇవ్వాలని సూచన



**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, మాజీ చీఫ్ సెలెక్టర్ కృష్ణమాచారి శ్రీకాంత్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీపై ప్రశంసల వర్షం కురిపించారు. కేవలం 15 ఏళ్ల వయసులోనే భారత టీ20 జట్టులో చోటు దక్కించుకుని అరంగేట్రానికి సిద్ధమవుతున్న ఈ యువ ఓపెనర్‌కు ఉజ్వల భవిష్యత్తు ఉందని పేర్కొన్నారు. అయితే అతడిని క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌తో పోల్చడం సరికాదని స్పష్టం చేశారు. వైభవ్ భారత జట్టులోకి అడుగుపెడితే అత్యంత పిన్న వయసులో భారత్ తరఫున ఆడిన సచిన్ రికార్డును అధిగమించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య పోలికలు వస్తుండగా, వాటికి ముగింపు పలకాలని శ్రీకాంత్ సూచించారు. 'సచిన్‌ను, సూర్యవంశీని అస్సలు పోల్చవద్దు. సచిన్ టెండూల్కర్ ఎప్పటికీ క్రికెట్ దేవుడు. వైభవ్ సూర్యవంశీని నేను 'దేవుడి కుమారుడు' అని పిలుస్తాను. సచిన్ స్థానం సచిన్‌దే. ఆయన స్థాయికి ఎవరూ చేరుకోలేరు. అందుకే ఈ ఇద్దరి మధ్య పోలిక అనవసరం' అని శ్రీకాంత్ వ్యాఖ్యానించారు. వైభవ్ ఇప్పటివరకు ఐపీఎల్, అండర్-19 క్రికెట్‌లో చూపిన ప్రతిభ అసాధారణమని ఆయన కొనియాడారు. ముఖ్యంగా షాట్లు ఆడే తీరు, రిస్ట్ వర్క్, బ్యాట్ స్వింగ్ అద్భుతంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ వయసులోనే అతడు ఎంతో పరిణతి చెందిన ఆటతీరును ప్రదర్శిస్తున్నాడని ప్రశంసించారు. ఐపీఎల్‌లో రాజస్థాన్‌రాయల్స్ తరఫున ఆడుతున్న వైభవ్, క్వాలిఫయర్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌పై ఒత్తిడి పరిస్థితుల్లో ఆడిన 96 పరుగుల ఇన్నింగ్స్‌ను శ్రీకాంత్ ప్రత్యేకంగా ప్రస్తావించారు.

### ఒత్తిడి తేవొద్దు

శ్రీకాంత్ మాట్లాడుతూ, వైభవ్‌కు అత్యంత ఉజ్వల భవిష్యత్తు ఉందని జోస్యం చెప్పారు. అతడిని సచిన్ లేదా మరే ఇతర క్రికెటర్‌తో పోల్చి అనవసర ఒత్తిడి తీసుకురావద్దని సూచించారు. ఒక దేశంగా మనం అతడిని ప్రోత్సహిస్తూ, తనదైన శైలిలో సహజంగా ఎదగడానికి అవకాశం కల్పించాలని ఆయన పేర్కొన్నారు. 'పోలికలు కాదు.. ప్రోత్సాహమే వైభవ్‌కు అవసరం' అంటూ శ్రీకాంత్ తన అభిప్రాయాన్ని వెల్లడించారు.



మహిళల క్రికెట్‌లో బిహార్‌కు చెందిన యువ బ్యాటర్ అక్షర గుప్తా అరుదైన ఘనత సాధించింది. కేవలం 19 ఏళ్ల వయసులోనే ట్రిపుల్ సెంచరీ బాదుతూ ప్రపంచ రికార్డు సృష్టించింది. బిహార్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న అండర్-19 మహిళల వన్డే క్రికెట్ టోర్నీలో అక్షర గుప్తా తన విధ్వంసకర బ్యాటింగ్‌తో క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. టోర్నీ ప్రారంభ మ్యాచ్‌లోనే ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడిన అక్షర, 233 నిమిషాల పాటు క్రీజులో నిలిచి కేవలం 126 బంతుల్లోనే అజేయంగా 306 పరుగులు చేసింది. ఆమె ఇన్నింగ్స్‌లో 55 ఫోర్లు, 8 సిక్సర్లు ఉండటం విశేషం. 242.86 స్ట్రైక్‌రేట్‌తో ఆడిన ఆమె ఆరంభం నుంచే దూకుడు ప్రదర్శించింది. అక్షర కేవలం 16 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేయగా, 34 బంతుల్లోనే సెంచరీని అందుకుంది. అనంతరం అదే జోరును కొనసాగిస్తూ ట్రిపుల్ సెంచరీ మార్కును చేరుకుంది. ఆమె బ్యాటింగ్ ప్రదర్శన యావత్ క్రికెట్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది.



# ఐఫోన్ల ధరలకు మళ్లీ రెక్కలు!

- మెమొరీ చిప్‌ల కొరతతో ధరల పెంపుపై సంకేతాలు ఇచ్చిన యాపిల్
- ఐప్యాడ్‌లు, మ్యాక్ పరికరాల ధరలూ పెరిగే అవకాశం




**న్యూయార్క్:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) విప్లవంతో ప్రపంచవ్యాప్తంగా మెమొరీ చిప్‌లకు డిమాండ్ భారీగా పెరిగింది. దీంతో మెమొరీ, స్టోరేజ్ విడిభాగాల ధరలు గణనీయంగా పెరగగా, ఆ ప్రభావం వినియోగ ఎలక్ట్రానిక్స్ రంగంపై పడుతోంది. ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో ఐఫోన్ల ధరలను పెంచాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చని యాపిల్ సీఈఓ టిమ్ కుక్ వెల్లడించారు. ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం సరఫరాదారులు డేటా సెంటర్లు, ఏఐ సర్వర్ల కోసం అవసరమయ్యే అధునాతన మెమొరీ, స్టోరేజ్ చిప్‌ల తయారీకి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. దీనివల్ల స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్లెట్లు, పర్సనల్ కంప్యూటర్లలో వినియోగించే సాధారణ మెమొరీ చిప్‌ల కొరత ఏర్పడిందని వివరించారు. ఈ కొరత కారణంగా మెమొరీ చిప్‌ల ధరలు భారీగా పెరిగాయని, ఆ అదనపు వ్యయాన్ని వినియోగదారులపై మోపకుండా ఉండేందుకు యాపిల్ అన్ని ప్రయత్నాలు చేస్తోందని టిమ్ కుక్ తెలిపారు. అయితే ప్రస్తుత పరిస్థితిని దీర్ఘకాలం కొనసాగించడం కష్టమని, అందువల్ల ఉత్పత్తుల ధరలను సవరించడం అనివార్యంగా మారిందని పేర్కొన్నారు. ఐఫోన్లు, ఐప్యాడ్‌లు, మ్యాక్ కంప్యూటర్ల ధరలు పెరిగే అవకాశముందని సంకేతాలు ఇచ్చారు. అయితే ధరల పెంపు ఎప్పటి నుంచి అమల్లోకి వస్తుంది, ఏయే మోడళ్లపై ప్రభావం ఉంటుంది, ఎంత మేరకు ధరలు పెరుగుతాయనే అంశాలపై ఆయన స్పష్టత ఇవ్వలేదు.

# మార్కెట్లలో పంచ్

- ఐదో రోజూ లాభాల జోరు
- సెన్సెక్స్‌కు 254 పాయింట్ల లాభం
- 24,168 వద్ద స్థిరపడిన నిఫ్టీ
- అంతర్జాతీయ పరిణామాలతో కొనుగోళ్లకు ఊతం

**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఐదో ట్రేడింగ్ సెషన్‌లోనూ లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టడం, అమెరికా-ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదరడం వంటి పరిణామాలు పెట్టుబడిదారుల సెంటిమెంట్‌ను బలపరిచాయి. ముఖ్యంగా పీఎస్‌యూ బ్యాంకింగ్, హెల్త్‌కేర్, మెటల్, రియాల్టీ రంగాలకు చెందిన షేర్లలో కొనుగోళ్లు పెరగడంతో సూచీలు మంచి ప్రదర్శన కనబర్చాయి. ట్రేడింగ్ చివరి గంటల్లో కొనుగోళ్ల ఒత్తిడి మరింత పెరగడంతో సెన్సెక్స్ ఒక దశలో 300 పాయింట్లకు పైగా ఎగిసింది. నిఫ్టీ 24,100 పాయింట్ల స్థాయిని అధిగమించి ముగిసింది. గత ఐదు ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ 4.85 శాతం, నిఫ్టీ 50 సూచీ 4.35 శాతం మేర లాభపడటం విశేషం. సెన్సెక్స్ ఉదయం 77,131.66 పాయింట్ల వద్ద ప్రారంభమై, ఇంట్రాడేలో 77,492.33 పాయింట్ల గరిష్ఠ స్థాయిని తాకింది. చివరికి 254.36 పాయింట్లు పెరిగి 77,409.98 వద్ద ముగిసింది. నిఫ్టీ 82.30 పాయింట్ల లాభంతో 24,168 వద్ద స్థిరపడింది. విదేశీ మారక మార్కెట్లో డాలరుతో రూపాయి మారకం విలువ 94.34 వద్ద కొనసాగుతోంది.



సెన్సెక్స్ 30 సూచీలో ఇండిగో, ట్రెంట్, బీఈఎల్, ఎన్టీపీసీ, ఎస్‌బీఐ షేర్లు అత్యధిక లాభాలను నమోదు చేశాయి. మరోవైపు ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, మారుతీ సుజుకీ, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 77 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, బంగారం ధర ఔన్సుకు 4,268 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

### అమెజాన్ ప్రైమ్ డే సేల్‌కు రంగం సిద్ధం

- జులై 4 నుంచి 6 వరకు భారీ ఆఫర్లు
- ప్రైమ్ సభ్యులకు ప్రత్యేక డీల్స్.. ఎలక్ట్రానిక్ ఉత్పత్తులపై భారీ తగ్గింపులు

**ముంబై:** ప్రపంచ ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ అమెజాన్ తన వార్షిక 'ప్రైమ్ డే సేల్' నిర్వహణకు సిద్ధమైంది. కేవలం ప్రైమ్ సభ్యుల కోసం నిర్వహించే ఈ ప్రత్యేక సేల్ జులై 4 నుంచి జులై 6 వరకు మూడు రోజుల పాటు కొనసాగనుంది. సేల్‌కు సంబంధించిన పూర్తి ఆఫర్ల వివరాలను కంపెనీ ఇంకా వెల్లడించకపోయినా, సేల్‌కు కొద్ది రోజుల ముందు ప్రకటించనున్నట్లు తెలిపింది. జులై 4 అర్ధరాత్రి 12 గంటలకు ప్రారంభమయ్యే ఈ సేల్ జులై 6 రాత్రి 11:59 గంటలకు ముగియనుంది. ప్రైమ్ డే 10వ ఎడిషన్‌గా నిర్వహిస్తున్న ఈ సేల్‌లో వన్‌ప్లస్, శాంసంగ్ తదితర ప్రముఖ బ్రాండ్లకు చెందిన 500కుపైగా కొత్త ఉత్పత్తులపై ప్రత్యేక ఆఫర్లు అందించనున్నట్లు అమెజాన్ వెల్లడించింది. అలాగే ఎకో స్మార్ట్ స్పీకర్లు, అలెక్సా పరికరాలు, ఫైర్ టీవీ ఉత్పత్తులపై 45 శాతం వరకు తగ్గింపులు లభించనున్నాయి.

## అక్టోబర్ 2న 'ఆదర్శ కుటుంబం'?



విక్టరీ వెంకటేష్ దగ్గుబాటి, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం. 47' (ఏకే47) చిత్రంపై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. చాలా కాలం తర్వాత ఈ హిట్ కాంబినేషన్ మళ్లీ కలుస్తుండటంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, తాజాగా రిలీజ్ డేట్‌కు సంబంధించి కూడా ఆసక్తికర ప్రచారం జరుగుతోంది. ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను 2026 అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నట్లు సమాచారం. అయితే దీనిపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. గతంలో వెంకటేష్–త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వచ్చిన చిత్రాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నా యి. దీంతో ఈ చిత్రం కూడా బాక్సాఫీస్ వద్ద విజయవంత మవుతుందనే నమ్మకంతో అభిమానులు ఎదురు చూస్తున్నారు. [హారిక & హాసిని క్రియేషన్స్] బ్యానర్‌పై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్న ఈ చిత్రంలో నారా రోహిత్, పూజిత పొన్నాడ, రావు రమేష్, బ్రహ్మాజీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. సంగీ తాన్ని ఎస్. తమన్ అంది స్తున్నారు. రిలీజ్ డేట్‌పై అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## కులం పేరుతో పిలవద్దు!

తన పేరుతో పాటు కులానికి సంబంధించిన పదాన్ని ఉపయోగించవద్దని యువ హీరో సనంత్ మీడియా ప్రతినిధులను కోరారు. హీరోగా నటించిన తొలి చిత్రం విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో జరిగిన ఆడియో, ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. ఇకపై తనను పూర్తి పేరుతో కాకుండా కేవలం సనంత్ అని మాత్రమే సంబోధించాలని ఆయన పేర్కొన్నారు. తమిళ సినీ పరిశ్రమలో అలాంటి ఆనవాయితీ తక్కువగా ఉంటుందని చెప్పారు. అందుకే తన పేరులోని కుల సూచనను తొలగించినట్లు వెల్లడించారు. సనంత్ ప్రధాన పాత్రలో నటించిన 'హార్టిన్' చిత్రం ఈ నెల 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. మడోన్నా సెబాస్టియన్ కథానాయికగా నటించిన ఈ చిత్రానికి కిషోర్ కుమార్ దర్శకత్వం వహించగా, ఆర్. రవీంద్రన్ నిర్మించారు. ప్రేమకథా నేపథ్యంలో రూపొందిన ఈ సినిమాకు రాజేష్ మురుగేశన్ సంగీతం అందించారు.



## 'కాక్‌టెయిల్ 2' రూమర్స్‌కు చెక్

బాలీవుడ్‌లో ఆసక్తికర అంచనాల మధ్య రూపొందుతున్న 'కాక్‌టెయిల్ 2' చిత్రంపై వస్తున్న పుకార్లకు హీరోయిన్కృతి సనన్తాజాగా స్పష్టత ఇచ్చారు. షాహిద్ కపూర్ హీరోగా,రష్మిక మందన్న, కృతి సనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి దర్శకుడు హోమీ అడజానియా దర్శకత్వం వహించారు. కొంతకాలంగా ఈ సినిమాలో కృతి సనన్, రష్మిక స్వలింగ ప్రేమికులుగా కనిపించనున్నారనే ప్రచారం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని కృతి స్పష్టం చేశారు. 'కాక్‌టెయిల్ 2' లెస్బియన్ లవ్‌స్టోరీ కాదని, ముగ్గురు ప్రధాన పాత్రల చుట్టూ తిరిగే భావోద్వేగ ప్రధాన కథ అని తెలిపారు. సినిమా ప్రమోషన్‌లో భాగంగా నిర్వహించిన ఇంటర్వ్యూలో కృతి ఈ విషయాన్ని వెల్లడించగా, తమ ముగ్గురి మధ్య ఉన్న కెమిస్ట్రీ గురించి రష్మిక సరదాగా స్పందించారు. ప్రేక్షకులు థియేటర్లలో సినిమా చూసి ఆశ్చర్యపోతారని, కథలోని పాత్రల మధ్య అనుబంధం అందరినీ ఆకట్టుకుంటుందని ఆమె అన్నారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మకుండా, సినిమాను థియేటర్‌లో చూసి ఆస్వాదించాలని చిత్ర బృందం కోరింది. కాగా, 2012లో విడుదలైన 'కూలీ' చిత్రానికి సీక్వెల్‌గా రూపొందుతున్న 'కూలీ–2' లో షాహిద్ కపూర్ ఇప్పటివరకు చేయని భిన్నమైన పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ఈ చిత్రం జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది.



## దీపావళికి రజనీ–ధనుష్ పోటీ?

ఈ ఏడాది దీపావళి సందర్భంగా కోలీవుడ్ బాక్సాఫీస్ వద్ద భారీ పోటీ నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'జైలర్ 2' చిత్రం విడుదలకు సిద్ధమవుతుండగా, అదే సమయంలో నటుడు ధనుష్ తన 55వ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని భావిస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. నెల్సన్ దర్శకత్వంలో రూపొందుతున్న 'జైలర్ 2' షూటింగ్ తుది దశకు చేరుకున్నట్లు సమాచారం. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న ఈ చిత్రాన్ని దీపావళి కానుకగా విడుదల చేయాలనే ఆలోచనలో చిత్రబృందం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక 'అమరన్' చిత్ర దర్శకుడు రాజ్‌కుమార్ పెరియాసామి దర్శకత్వంలో ధనుష్ నటిస్తున్న 55వ చిత్రంపై కూడా మంచి అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాలో మమ్ముట్టి కీలక పాత్రలో కనిపించనున్నారని, సాయి పల్లవి, శ్రీలీల కథానాయికలుగా నటిస్తున్నారని సమాచారం. ఈ చిత్రాన్ని కూడా దీపావళి బరిలోకి దించాలని నిర్మాతలు భావిస్తున్నట్లు కోలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం రెండు చిత్రాల షూటింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. విడుదల తేదీలపై అధికారిక ప్రకటనలు రావాల్సి ఉన్నప్పటికీ, ఈ రెండు సినిమాలు ఒకేసారి విడుదలైతే దీపావళి సందర్భంగా కోలీవుడ్‌లో ఆసక్తికరమైన బాక్సాఫీస్ పోరు చూడొచ్చని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



## డూప్ లేకుండా యాక్షన్!

స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ప్రధాన పాత్రలో నటించి, నిర్మించిన 'మా ఇంటి బంగారం' చిత్రం జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. నందిని రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఫ్యామిలీ యాక్షన్–కామెడీ డ్రామాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. చెన్నైలో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న సమంత, సినిమాలోని యాక్షన్ సన్నివేశాల గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఈ చిత్రంలో ఎలాంటి అతిశయోక్తి యాక్షన్ సన్నివేశాలు, స్లో మోషన్ షాట్లు లేదా అనవసర బిల్డప్‌లు ఉండవని, ప్రతిదీ సహజంగా చిత్రీకరించామని చెప్పారు. యాక్షన్ సన్నివేశాల కోసం తాను డూప్‌ను ఉపయోగించలేదని, షూటింగ్ సమయంలో దెబ్బలు తగిలి గాయాలు అయిన సందర్భాలు కూడా ఉన్నాయని అయినప్పటికీ సహజత్వం కోసం కష్టపడినట్లు పేర్కొంటూ, ప్రేక్షకులకు ఈ యాక్షన్ ఎపిసోడ్లు తప్పకుండా నచ్చుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. డ్యాన్స్ కంటే యాక్షన్ సన్నివేశాల్లో నటించడమే తనకు ఎక్కువ ఇష్టమని కూడా చెప్పారు. ఈ సందర్భంగా తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను ఇటీవల కలిసిన అనుభవాన్ని కూడా సమంత గుర్తు చేసుకున్నారు. ఆయనను కలవడానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూశానని, లక్ష్య సాధన కోసం నిరంతరం కష్టపడే వ్యక్తిగా విజయ్‌ను అభివర్ణించారు. ఆయన విజయం వెనుక ఎన్నో సంవత్సరాల కృషి ఉందని ప్రశంసించారు. కాగా, సమంత మరియు విజయ్ గతంలో కలిసి పలు విజయవంతమైన చిత్రాల్లో నటించిన విషయం తెలిసిందే. 'మా ఇంటి బంగారం' చిత్రం విడుదలకు సిద్ధమవుతుండగా, అభిమానుల్లో ఆసక్తి రోజురోజుకీ పెరుగుతోంది.

## ఫాంటసీ థ్రిల్లర్‌గా 'నాగబంధం'



మైథలాజికల్ ఫాంటసీ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న 'నాగబంధం' చిత్రంపై ప్రేక్షకుల్లో ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. భారీ వ్యయంతో రూపొందుతున్న ఈ చిత్రానికి అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్నా రు. విరాట్ కర్ణ, నభా నటేష్, ఐశ్వర్య మీనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. జూలై 3న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమా ప్రచార కార్యక్రమాలను చిత్రబృందం వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ట్రైలర్‌ను జూన్ 19న హైదరాబాద్‌లోని ప్రసాద్స్ భారీ తెరపై ఆవిష్కరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించగా, ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నా యి. జగపతి బాబు, మహేష్ మంజ్రేకర్, అనసూయ, మురళీ శర్మ తదితర ప్రముఖులు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో అద్భుతమైన దృశ్య వైభవం ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. భారీ తెరపై ట్రైలర్ ప్రదర్శనతో 'నాగబంధం' ప్రపంచాన్ని ప్రేక్షకులకు మరింత వైభవంగా పరిచయం చేయాలని చిత్రబృందం భావిస్తోంది.

## పీఎంవో స్క్రిప్ట్' ప్రచారంపై రాకేశ్ బేడీ కౌంటర్

'ధురంధర్' సినిమా స్క్రిప్ట్ ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) నుంచి వచ్చిందంటూ సోషల్ మీడియాలో జరిగిన ప్రచారంపై సీనియర్ నటుడు రాకేశ్‌బేడీ స్పందించారు. ఈ వ్యాఖ్యల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేస్తూ విమర్శకులకు తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. దిల్లీలో జరిగిన అమృత్ రత్న 2026 కార్యక్రమంలో పాల్గొన్న రాకేశ్ బేడీ మాట్లాడుతూ, సినిమా విడుదలైన తర్వాత కొందరు కావాలనే ఇలాంటి ప్రచారం చేశారని అన్నారు. 'ధురంధర్'లో తాను చెప్పిన కొన్ని కామెడీ డైలాగులు ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయని, అలాంటి డైలాగులు పీఎంవోలో కూర్చొని ఎవరైనా రాయగలరా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా దర్శకుడు ఆదిత్య ధర్ తో జరిగిన చర్చను కూడా ఆయన గుర్తుచేశారు. మొదట ఈ స్పై థ్రిల్లర్‌లో కామెడీ సన్నివేశాలు చేర్చేందుకు దర్శకుడు పెద్దగా ఆసక్తి చూపలేదని, అయితే కథను పలుమార్లు చదివిన తర్వాత ప్రేక్షకులకు కాస్త ఉపశమనం కలిగించేలా హాస్య సన్నివేశాలు ఉండాలని తాను సూచించానని చెప్పారు. తన సూచన మేరకు కొన్ని కామెడీ సన్నివేశాలు జోడించగా, అవి చిత్రానికి మరింత ఆకర్షణగా మారాయని రాకేశ్ తెలిపారు. మొదట సందేహించిన ఆదిత్య ధర్ కూడా ఆ సన్నివేశాల చిత్రీకరణ తర్వాత చాలా సంతోషించారని వెల్లడించారు. కాగా, 'ధురంధర్'లో జమీల్ జమాలీ అనే పాకిస్థానీ రాజకీయ నాయకుడి పాత్రలో రాకేశ్ బేడీ నటించారు. ఆయన చెప్పిన 'బచ్చా హై తు మేరా' డైలాగ్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయింది. తొలి భాగం విజయానంతరం విడుదలైన రెండో భాగం కూడా ప్రేక్షకులను ఆకట్టుకుని బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని నమోదు చేసింది.

## స్పైడీ యాక్షన్‌కు రెడీ!

ప్రపంచవ్యాప్తంగా అభిమానులను అలరించిన స్పైడర్ మ్యాన్ మరోసారి సరికొత్త సాహసాలతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. వచ్చే నెల 30న విడుదల కానున్న 'స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ డే' చిత్రానికి సంబంధించిన తాజా ప్రచార వీడియో విడుదలై అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఇప్పటికే విడుదలైన తొలి ప్రచార వీడియోలో గత సంఘటనల అనంతరం పీటర్ పార్కర్ కొత్త జీవితాన్ని ప్రారంభించే ప్రయత్నాలు, అతడిలో చోటుచేసుకున్న మార్పులను చూపించారు. తాజాగా విడుదలైన కొత్త వీడియోలో మాత్రం భారీ యాక్షన్ సన్నివేశాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. శక్తివంతమైన ప్రత్యర్థులతో స్పైడర్ మ్యాన్ తలపడే దృశ్యాలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. టామ్ హాలండ్, జెండాయా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. తెరపై విజయవంతమైన జంటగా గుర్తింపు పొందిన వీరిద్దరూ నిజ జీవితం లోనూ దాంపత్య బంధంతో ఒక్కటవడం విశేషం. దీర్ఘకాలంగా ప్రేక్షకులను అలరిస్తున్న ఈ చిత్ర శ్రేణిలో మరో కొత్త అధ్యాయంగా వస్తున్న 'స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ డే' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.



Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. Editor: Adula Thirupathi. Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657